అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 18 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	40.5	24.2
సూర్యాపేట	42.7	39.9
యాదాద్రిభువనగిరి	43.5	31.5

మెట్ట వరి పంటపై అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని చివ్వెంల గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ, సూర్యాపేట ఏరియా మేనేజరు రాచకొండ వీరస్వామి, లింగరాజు, సలీమ్, కిషోర్,గురవయ్య, శ్రీనివాస్ సోమవారం మెట్టవరిసాగుపై అవగాహన కల్పించారు. ఆరుతడి పంట మెట్టవరి సాగు విధానం గురించి, వాటి లాభాల గురించి, పెట్టుబడి తక్కువ ఖర్చు విధానం గురించి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వ్యవసాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న కార్యక్రమాల గురించి రైతులను టెక్నాలజీ పైపు అవగాహన కల్పిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా రైతులు ఆలోచన విధానం మారాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు వెన్నునర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రియల్..దందా

- పచ్చని పంట పాలాల్లో డ్రీం సిటీ వెంచర్లు
- 30ఎకరాలకే అనుమతులు
- సౌకర్యాలు లేకుండా నే మార్కెటింగ్

పచ్చని పంట పాలాల్లో డ్రీం సిటీల పేరుతో రియల్ వ్యాపారులు వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. సౌకర్యాలు కల్పించకుండానే పట్టణానికి సమీపంలో.... హైవే అనుకోని... థర్మల్ ప్లాంట్ ల పేరుతో రంగుల కరపత్రాలు ముద్రించి మార్కెటింగ్ చేస్తున్నారు. అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. వ్యవసాయ పాలాలను ప్లాటుగా మార్చి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. డీటీసీపీ అనుమతులు కచ్చితంగా ఉండాలని నిబంధనలు చెబుతున్న వాటిని బ్రోచర్లపై ఉన్నట్లు ముద్రించి ప్లాట్లు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సమీప ప్రాంతాలలోనే ఏజెంట్లను నియమించుకొని వారికి పెద్ద మొత్తంలో కమిషన్ ఇస్తూ ధరలు పెంచి అమ్ముతున్నారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిన పట్టణంలోనే నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలకు ఉన్న రేట్లు మాదిరిగానే దూర ప్రాంతాల్లో ఉన్న ప్లాట్లకు పెట్టి విక్రయిస్తున్నారు ప్రశాంత వాతావరణ ఉంటదంటూ మాయ మాటలు చెబుతూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం కిష్టా పురం గ్రామంలో ఆదివారం భారీ హంగామాతో ఓ సంస్థ వెంచర్ ప్రారంభించింది. సర్వే నెంబర్. 107, 108, 109, 112, 113, 114 ల్లో సుమారు 40 ఎకరాలు భూమి కొనుగోలు చేసిన డ్రీం సిటీ సంస్థ 30ఎకరాలకే తాత్కాలిక లే అవుట్ పర్మిషన్ పొందింది. మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించకుండానే సమీపంలోని పొలాల రైతులకు అసౌకర్యం కలిగేలా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. నిబంధనల ప్రకారం లే అవుట్ అప్రూవ్ అయి రేరా అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ బ్రోచర్ల పై మాత్రం టీఎల్పీ నెంబర్లు చూపుతూ ప్లాట్ లు విక్రయిస్తున్నారు. గజం భూమిని పది వేలకు పైగా విక్రయిస్తున్న రియల్ వ్యాపారులు అక్రమ దందాకు తెర లేపారు.

నిబంధనలు ఇలా.... !

వెంచర్ ఏర్పాటు చేసే సంస్థ ముందుగా తాను కొనుగోలు చేసిన భూమిలో 10శాతం గ్రామ పంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలి. కాలనీ వాసులకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వీధుల్లో రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంబాల ఏర్పాటు చేసి కరెంట్ సౌకర్యం కల్పించడంతో పాటు తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి డ్రెయినేజీ కాల్వలు నిర్మించాలి. మౌలిక వసతులు పూర్తిగా కల్పించిన తరువాతనే ప్లాట్‌లు విక్రయించాల్సిన రియల్ వ్యాపారులు నిబంధనలు విస్మరిస్తున్నారు. మౌలిక వసతులు కల్పించ కుండా యథేచ్ఛగా ప్లాట్‌లు అమ్ముతున్నారు. ప్లాట్లు విక్రయించిన అనంతరం సదరు వ్యాపారులు ముఖం చాటేసిన సందర్భలు అనేకం ఉన్నాయి.

నిర్మాణానికి నోచుకోని పార్క్, క్రీడా ప్రాంగణం:

కిష్టా పురం గ్రామం లో ఏర్పాటు చేసిన వెంచర్ లో మొత్తం 420 ప్లాట్‌లు గుర్తించారు. నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేస్తున్న స్థలంలో ప్లాట్ల సంఖ్య విస్తీర్ణం బట్టి నివాస ప్రాంగణం నడుమ గాలి వెలుతురూ సౌకర్య వంతంగా



ఉండేందుకు పార్క్ లు నిర్మించాలి. చిన్న పిల్లలు పెద్దలకు వేర్వేరు గా ఆట స్థలం కేటాయించాలి. కానీ రియల్ వ్యాపారులు అవేవి పాటించడం లేదు. అధికారులతో కుమ్మక్కు అవుతున్న వ్యాపారులు తమకు అనుకూలంగా లేని స్థలాన్ని పార్క్‌లు గా చూపుతూ నిబంధనలకు తుట్లు పొడుస్తున్నారు. హైవేల వెంట నిర్మించే వెంచర్లు రోడ్ సేఫ్టీ నిబంధనలు విస్మరించడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే రిజిస్ట్రేషన్
జానకి రాములు, పంచాయతీ కార్యదర్శి

కిష్టా పురం వెంచర్ ఏర్పాటు చేసే వారు లే అవుట్ నిబంధనలు అమలు చేయాలి. రోడ్లు, విద్యుత్, తాగు నీరు, డ్రెయినేజీ తదితర మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే ప్లాట్లు విక్రయించాలి. మౌలిక వసతులు అన్ని కల్పించిన తర్వాత నే ప్లాట్లు రిజిస్ట్రేషన్‌లు చేయబడుతాయి. ప్రజలు నిబంధనలు తెలుసుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలి.

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలనికోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెంట్ కరుణాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలో వచ్చాక ఉపాధి హామీ చట్టానికి నిధులు తక్కువగా కేటాయిస్తుందని ఆరోపించారు. గత సంవత్సరం 83 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం 63 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో నిధులు కోత పెట్టడం వల్ల ఉపాధి కూలీలకు వేతనం పెండింగ్లో ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ఆలోచన ఉందని అందులో భాగంగానే నిధులను కోత పెడుతుందని విమర్శించారు. పైగా రెండు పూటలు పనిచేసిన సమయంలో రెండు ఫోటోలు అప్లోడ్ చేయాలని నిబంధనలు పెట్టడం, గ్రామీణ ప్రాంతాలు నెట్వర్క్ సరిగా పని చేయకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దాని ఫలితంగా పనిచేసిన కూలి కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోజుకు 273 రూపాయల కూలీ ఇవ్వాలని చట్టంలో ఉన్నా కనీసం వంద రూపాయలు కూడా కూలి గిట్టడం లేదని వాపోయారు. పని ప్రాంతాలలో మంచినీరు నీటి సౌకర్యం కల్పించి, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, భవాండ్ల పాండు, చౌగాని వెంకన్న, శ్రీనివాస్, బాబు నాయక్, మల్సూర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.





దేవరకొండ : ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి, మౌలిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడారు. పీఏ పల్లి మండలంలో 31 గ్రామపంచాయతీలలో 34,589 మంది కూలీలు ఉండగా కేవలం 10 ,642 మందికి పని కల్పిస్తున్నారన్నారు. ఉపాధికూలీలకు కనీస వేతనం ఇవ్వాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం .చంద్రనాయక్, కూలీలు మెగావత్ చంద్ర నాయక్, లక్ష్మా నాయక్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గోస తీర్చిన దేవుడు సీఎం కేసీఆర్

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ - రాజాపేట

రాష్ట్రంలోని సబండ పేద ప్రజల గోస తీర్చిన దేవుడు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిఅన్నారు. సోమవారం మండలంలోని మీనాక్షి ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షాలకు పాలిటిక్స్ ఒక గేమ్ లాగా మారిందన్నారు. కానీ బీఆర్ఎస్‌కు పాలిటిక్స్ ఒక టాస్క్ అని తెలిపారు. దేశ ప్రజలకు అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందన్నారు. పంటల ఉత్పత్తిలో వృద్ధి సాధించిందని తెలియజేశారు. 2014 ముందు వానాకాలం యాసంగి పంటల ఉత్పత్తిలో సాధించిన దానికంటే పది రెట్ల ఎక్కువ ఉత్పత్తిని తెలంగాణ రాష్ట్రం సాధించిందని తెలిపారు .సంపదలను పెంచాలి పెంచిన సంపదను పేదలకు పెంచాలని కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీజేపీప్రభుత్వం పేదలను దోచి ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ద్వారా 530 చెరువులకు మరమ్మత్తులుచేపట్టి గ్రౌండ్ వాటర్‌ను పెంచామని తెలిపారు. 27 చెక్ డ్యాములనుఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ, యాదాద్రి భువనగిరి ఆత్మీయ సమ్మేళన ఇన్‌చార్జ్ డాక్టర్ యాదవ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు గాల్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,రామిరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి ,ఎంపీపీ గోపగాని బాలమణి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, చైర్మెన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్ ,మోత్కుపల్లి ప్రవీణ్ ,బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్, బిల్ల శీను, పల్లె సంతోష్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి, ఆత్మ డివిజన్ చైర్మెన్ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలే సుమలత, గుర్రం నరసింహులు,కటకం స్వామి, జస్వంత్ ,సిద్దులు ,మోతపల్లి నవీన్ ,బిక్షపతి ,ఎడ్ల బాలలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో .. ప్రభుత్వ విప్

మండలంలోని రామనాథపురం గ్రామంలో నలభై లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులకు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నాలుగు లక్షల రూపాయలతో నిర్మించిన పీర్ల కొట్టాన్ని ప్రారంభించారు. ఆదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో 40 లక్షల రూపాయలతో రెండు అదనపుగదులకు గ్రామంలో అండర్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడిపల్లి శ్రవణ్, ఉపసర్పంచి పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, పల్లె సంతోష్ గౌడ్, మహేందర్ ,వెంకటేశం, కటకం స్వామి బాలరాజు పాల్గొన్నారు.

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

- కేంద్రం నిర్లక్ష్యం కారణంగా నష్టపోతున్న రైతాంగం
- శాసన మండలి చైర్మెన్ గుత్తా, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం నిర్లక్ష్యం కారణంగా రైతాంగం నష్టపోతున్నదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించిందని చెప్పారు. అన్నపూర్ణగా వర్ధిల్లాల్సిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్ళకు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్ రెడ్డి, ఎంపీపీ భవానిపవన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కష్టా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని నర్సింహరావు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటయ్య, మహిళ అధ్యక్షరాలు సుమతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుని కంటిని కాపాడుకోవాలి



- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట

గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి, పరీక్షలు చేయించుకుని చూపును కాపాడుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో దూర ప్రాంతంలో ఉన్న కంటి ఆసుపత్రిలోకి వెళ్లకుండా గ్రామంలోని కంటి సమస్యలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలోనే కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ముప్పిడి దయాకర్, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మునిపంపుల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, క్యాంపు వైద్యాధికారి డాక్టర్ నరేంద్ర, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవ సేవ

- ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం
- ఆశ్రయం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మానవ సేవయే మాధవసేవ అని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో సోమవారం ఆశ్రయం(హ్యాండ్ ఆఫ్ హోప్) స్వచ్ఛంద సంస్థ జయరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రెవ.ఇరుగుశ్యాంసన్, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ నిర్వహించగా బిషప్ డా సీహెచ్.సాల్మన్‌రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈరోజుల్లో కల్తీ ఆహరం తిని అనేక రకాల వ్యాధులు సంభవించి,ఆర్థిక స్థోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు,కళ్లద్దాలు, దంత పరీక్షలు,వివిధ రకాల జబ్బులను పరీక్షించి, ఎక్సరే స్కానింగ్ చేసి ఒక్క రూపాయి ఖర్చులేకుండా, ఉచితంగా టెస్ట్ లు చేసి మందులివ్వడం గొప్ప సేవాదృకృథం అన్నారు.సేవాదృకృథంతో పేద ప్రజలకు ఆశ్రయం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు శ్యాంసన్, జయ రాజు ను డాక్టర్స్‌కు ఎంపీపీ, జెడ్పీటీసీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు ఆశీర్వాదం, పాస్టర్ పీవీ.బోయాజ్, కదురు సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.



ఘనంగా ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి జన్మదిన వేడుకలు ఆమె నివాసంలో ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట మధు, కందుల కోటేశ్వరరావు, మేధర లలిత, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, ఎంపీటీసీ క్రాంతికుమార్,పీఏసీఎస్ డైరెక్టర్ పార్వతి, నాయకులు సాధినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, మల్లెల బ్రహ్మయ్య అంబడిపూడి రవి, భిక్షం, అంబేద్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ కే.అపూర్వరావు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

కృష్ణ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగిళ్ళ క్రిష్ణ అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శివనేనిగూడెం చేరుకుని క్రిష్ణ మృతదేహానికి పూల మాలలు వేసి నివళులర్పించారు. అనంతరం క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా పదివేల రూపాయలను అందచేశారు



నర్స్ పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విదేశాలలో నర్సు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్. పద్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు యునైటెడ్ కింగ్డమ్‌లో ల్యాబ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, స్క్రబ్, వార్డ్ నర్స్ పోస్టులకు నర్సింగ్‌లో డిప్లమా లేదా గ్రాడ్యుయేట్‌తో పాటు రెండు సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులు TOMCOM ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రెజ్యూమ్‌ను tomcom.placementmanager@gmail.com ద్వారా ఈమెయిల్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9502894238, 9951884095ను సంప్రదించాలని తెలిపారు.

వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నేడు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం శంకుస్థాపన ఏర్పాట్ల పనులను బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కారంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- ఎంపీపీ మరల స్వర్ణలత చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీపీ మల్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం లేదంటూ ప్రజాప్రతినిధులను అగౌరవ పరుస్తున్నారని ఇస్తాలపురం సర్పంచ్ తూడి లావణ్య సభ దృష్టి తీసుకొచ్చారు.అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన భోజనం అందించాలన్నారు.నెమ్మికల్‌లో అంగన్వాడీ కేంద్రంలో గ్యాస్ అయిపోవడం ద్వారా పిల్లలకు భోజనాన్ని అందించలేదంటూ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పోస్టాఫీసులో వేలిముద్ర వేసిన కానీ డబ్బులు రావడం లేదంటూ సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. సచివాలయానికి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పేరును నామకరణం చేసినందుకు, హైదరాబాద్ నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూర్‌కు జాతీయ అవార్డు లభించినందుకు మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సభ ఏకగ్రీవతీర్మానం చేసింది.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నేరెళ్ల వెంకన్న,ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తహసీల్దార్ పుష్ప, ఆయాగ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందికి శానిటైజర్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శానిటైజర్ కిట్స్ ను సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి తహశీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వీసం చంద్రారెడ్డి, దేవనక అంజయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, అన్నెమోని గోవిందరాజు, మంచికంటి రమేశ్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, దాసోజు బిక్షమాచారి, నాంపల్లి రమేశ్, చిరందాసు వెంకన్న, జెల్ల మురళి, సుక్క సుదర్శన్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం18 ఏప్రిల్ 2023



జాతీయస్థాయి పోటీలకు చిట్యాల విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు గంగాపురం ప్రవీణ్‌కుమార్, నేక్కంటి సాయి జశ్వాంతి 33వ జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16న సంగారెడ్డి జిల్లాలో జాతీయ స్థాయి పోటీలకు జరిగిన ఎంపికలో ఉత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరుపున ఎంపికయ్యారు. పాఠశాల చైర్మెన్ బండి వీణ అనిల్ కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పాలనాధికారి గోవర్ధన్, పీఈటి రాము వీరిని సోమవారం అభినందించారు.

ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ కోరారు. పట్టణంలోని హనుమాన్ పేటలో కంటి వెలుగు కార్యక్రమం స్థానిక నిర్మల్ స్కూల్‌లో సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం డాక్టర్ జాన్సీ, పీహెచ్‌ఎం పుల్లమ్మ, ఏఎన్‌ఎం మంజులత, ఆశాలు స్వర్ణ, కళ, సరస్వతి, రామశేషు, నాగరాజు, పెండ్యాల పద్మ, కూరపాటి సాంబశివరావు, కుప్పలా సుబ్బారావు, రత్నకుమారి పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-చండూర్



ఈనెల 30న జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానం వలనే నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్, క్రిమి సింహారక మందులు, వస్తువులు బాగా పెరిగిపోయాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు పగిళ్ల శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కుక్కునూరు నగేష్, ఖమ్మం రాములు, బుట్ట శివకుమార్, అచ్చిని శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి సన్నద్ధం కావాలి

- ప్రోక్యుర్ మెంట్ అధికారుల నియామకం
- 37,078 మంది లబ్దిదారులకు పంపిణీ
- జిల్లా అధికారులతో అవగాహన సమావేశం : కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా గొర్రెల పంపిణీ త్వరలో ప్రారంభించనున్నందున జిల్లాలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీపై జిల్లా స్థాయి అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ననుసరించి రెండవ విడత గొర్రెల పంపిణీకి గొర్రెలను కొనుగోలు చేయుటకు జిల్లా స్థాయి అధికారులను నియోజక వర్గాల వారీగా ప్రొక్యూర్ మెంట్ అధికారులుగా నియమించి నట్లు తెలిపారు.



రాష్ట్రంలో రెండవ విడత గొర్రెల పంపిణీ రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు ప్రారంభించిన వెంటనే జిల్లాలో గొర్రెల పంపిణీ ప్రారంభించ నున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండవ విడత 37,078 మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్ లు పంపిణీ చేయనున్నట్లు,లబ్ది దారుల వివరాలు ఈ లాబ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసి నట్లు తెలిపారు.లబ్ది దారులు చెల్లించ వలసిన వాటా ధనం 43,750 రూ.లు వర్చువల్ అకౌంట్ ద్వారా చెల్లిస్తున్నారనీ తెలిపారు.లబ్ది దారులకు సంబందించి ఆధార్,బ్యాంక్ పాస్ పుస్తకం ,నామినీ వివరాలు,కులం పరిశీలన మండల టీమ్ లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులకు మండల, సొసైటీ వారీగా లబ్దిదారుల వివరాలు అంద చేయ నున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ తరపున ఈ సారి ప్రొక్యూర్ మెంట్ అధికారులుగా నియమించిన జిల్లా అధికారులు గొర్రెలు కేటాయించిన అనంతపురం, కడప జిల్లాల్లో ప్రభుత్వ మార్గదర్శకాలు ననుసరించి ప్రొక్యుర్ మెంట్ సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ సమన్వయంతో పారదర్శకంగా,ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా లబ్దిదారులు సంతృప్తి చెందేలా నిర్వహించాలన్నారు. 20 గొర్రెలు, ఒక పొట్టేలు కలిపి ఒక యూనిట్ గా ప్రొక్యూర్ మెంట్ చేయ వలసి వుంటుందని అన్నారు. మండలంలో అవగాహన సమావేశంలు నిర్వహించినప్పుడు ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, పశు సంవర్ధకశాఖ ఇన్‌చార్జి జేడీ యాదగిరి, ఏడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ వెంటనే ఇవ్వాలి

- 26 నుండి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ మున్సిపాలిటీలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన ఏరియర్స్ ఈనెల 25 నాటికి చెల్లించాలని, లేనిపక్షంలో 26 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, బీఆర్‌టీయూ నియోజకవర్గ అధ్యక్షులు ఆవుట రవీందర్ తెలిపారు. సోమవారం నల్లగొండ మున్సిపాలిటీ ముందు భోజన విరామ సమయంలో ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 జూన్‌లో ప్రభుత్వం జీవో నెంబర్ 60 విడుదల చేసి 2021 జూన్ నుండి పెరిగిన వేతనాలను అమలు చేస్తామని చెప్పిందని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలలో ఏరియార్స్ ఇచ్చినప్పటికీ నల్లగొండ మున్సిపాలిటీలో ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే పెండింగ్ ఏరియార్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండాకాలం ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున పనివేలలు మార్పు చేయాలని, ఎండాకాలం వడదెబ్బలు తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా తీసుకున్న పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని, హాజరు పాయింట్ల వద్ద, ట్రాక్టర్ షెడ్డు దగ్గర , డంపింగ్ యార్డ్ దగ్గర మంచినీరు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పెరిక కృష్ణ, ఎండీ. అబ్దుల్లా తీఫ్, పెరిక కళ్యాణ్, పేర్ల సంజీవ, పెరిక అంజమ్మ, వెంకన్న, లింగయ్య, శ్రావణ్ కుమార్, పూలమ్మ, ఎల్లమ్మ, బిక్షం, నాగుల కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి, మౌలిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యల పైన ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 31 గ్రామపంచాయతీలో మొత్తం కూలీలు 34 వేల 589 మంది కూలీలు ఉండగా కేవలం పదివేల ఆరువందల నలభై రెండు మంది కూలీలు మాత్రమే పని కల్పించడం జరుగుతున్నదని వారు తెలిపారు. కూలీల సంఖ్య తగ్గటానికి సకాలంలో చేసిన పనులకు వేతనాలు రాక పోవడమే అన్నారు. ఆయన వెంట ఉపాధి కూలీలు, తదితరులు ఉన్నారు.

ఆపద్బాంధవుడు కేసీఆర్

ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆపదలో ఆదుకునే వాడు ఆపద్బాంధవుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 51 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 33 లక్షల 47 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు సహాయనిధి కింద ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది పేద రోగులు మెరుగైన వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, హతిరం నాయక్, రవితేజ నాయక్, యూసుఫ్, అన్నభిమోజు నాగార్జున చారి, పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అన్ని మతాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని షాబునగర్ ఏఆర్‌సీ గార్డెన్స్ నందు రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారి పండుగలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు సంఘం జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షులు హఫీజుద్దీన్ పాషా, ముస్లిం మత పెద్దలు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండపాకని గూడెం గ్రామంలో సోమవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్ దేవస్థానం మాజీ డైరెక్టర్ మేక వెంకటరెడ్డి, చిన్నారాయపురం సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, అలుగుబెల్లి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు పరమేష్, భీష్మచారి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ జాతరను జయప్రదం చేయండి

- రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై నల్లగొండలోనీ ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్ బోయవాడలో ఈనెల 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ కోరారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో పూలే, అంబేద్కర్ సన్నాహక సమావేశం కొండేటి శ్రీను, గంజి మురళీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ తమ జీవితాంతం కష్టించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భావితరాలకు రాజ్యాంగాన్ని అందించారని, చదువు, సమాజ అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్బండా కులాలలో నీ సాంస్కృతిక బృందాలు, డప్పులు, కోలాటం, భజన, యక్షగానం, చిందువేషాలు, గోసంగి, ఒగ్గు కథలు, గంగిరెద్దులు, చెంచుల కాటికాపరుల ఎరుకల సోది, అనేక రకాల కళారూపాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఏప్రిల్ 19న నల్లగొండ పూలే విగ్రహం వద్ద కరపత్రాల ఆవిష్కరణ, 20న నకరేకల్లు, నల్లగొండ, మునుగోడులో సమావేశాలు కరపత్రం ఆవిష్కరణ, 21న మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండలో కరపత్రాల పంపిణీ, సామాజిక సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలను కలవనున్నట్లు తెలిపారు. 23, 24 తేదీలలో నియోజకవర్గ కేంద్రాలలో సైకిల్, మోటార్ యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 25న నల్లగొండ పట్టణ పురవీధులలో సైకిల్, మోటార్ యాత్రలు నిర్వహించాలని తెలిపారు. పూలే అంబేద్కర్ జాతరలకు ముఖ్యఅతిదులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, నల్లగొండ ప్రముఖులు, మేధావులు, కవులు, సాహితీవేతలు, దళిత, గిరిజన, మైనారిటీ, బిసి వృత్తి సంఘాల జిల్లా స్థాయి నాయకులు, అంబేద్కర్ సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, వైద్యుల సత్యనారాయణ, కత్తుల షణ్ముఖ, అవుట రవీందర్, ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకులు బిక్షపతి, కత్తుల జగన్, మిరియాల యాదగిరి, పిడిఎస్యు సాగర్, తెలగమల్ల యాదగిరి, బొల్లారి నరసింహ, అవిశెట్టి శంకరయ్య, చెరుకు పెద్దలు, వనం నారాయణ, గాదె నరసింహ, మురారి, మోహన్, కట్టెల శివకుమార్, బొల్లు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ రోజు కూలి రూ.600 నిర్ణయించాలి

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-నల్లగొండరూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి 600 వచ్చే విధంగా చూడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కార్మికుల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు రుద్రాక్ష యాదయ్య, మండల ఉపాధ్యక్షులు కట్ట అంజయ్య, శివయ్య ,పెరిక రేణుక సైదమ్మ, మామిడి దుర్గయ్య, లింగయ్య, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లాలో ఇటీవల మహిళలపై జరుగుతున్న వరుస సంఘటనలు దాడులు, హత్యలు హత్యాచారాలు, వేధింపులు ప్రేమ పేరుతో మోసగించటం, వదిలేయటం గృహహింస పాలు పడుతున్న సంఘటనలు పట్ల సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కే .అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలు పోలీస్ స్టేషన్‌కి వెళితే న్యాయం జరగడం లేదు. నిందితుల పక్షాన నిలబడుతున్న పరిస్థితి ఉందని ఆరోపించారు. నిందితులకు సరియైన కౌన్సిలింగ్ ఇవ్వక చట్టంపై అవగాహన లేక వరుస సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తిరుమలగిరిసాగర్ మండల పరిధి కొంపల్లి గ్రామంలో జరిగిన ఘటన లింగాల సాయి ప్రేమ పేరుతో వడ్డే మల్లె దీపికను మోసం చేసిన సంఘటనను వివరించారు. మూడు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి ఒక బిడ్డకు తల్లిని చేసి పెళ్లి చేసుకోనని మోసం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శులు జిట్టా సరోజ, చేనబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, కారంపొడి ధనలక్ష్మి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, బహురోజు ఇందిరా, హుస్సేనా జంజీరాల ఉమా, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి



- సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్

నవతెలంగాణ-మాడుగులపల్లి

భవననిర్మాణ కార్మికులకు వెంటనే లేబర్ కార్డులను మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మాడుగులపల్లి మండల పరిధిలోని ఆగామోత్కుర్, చిరుమార్తి, పోరెడ్డిగుడెం గ్రామాల్లో ఉన్న నిర్మాణ రంగ కార్మికులు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఎక్కువ శాతం నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న లేబర్ వెల్ఫేర్ కార్డులు ప్రబుత్వాలే ఫ్రీగా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న క్లైములు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఖమంపాటి పరుష రాములు, పిల్లల మధు, నక్క సైదులు, లతీఫ్ బాబా, రవి, సైదులు, నాగయ్య రాజు తదతరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలని వీవోఏల సమ్మె



చిట్యాలటౌన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో ఐకేపీ, వీఓఏల రాష్ట్ర సమ్మె పిలుపులో భాగంగా సోమవారం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారాబోయిన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలలో 17,606 మంది వీఓఏలు, గ్రామ సంఘాలకు సహాయకులుగా పనిచేస్తున్నారు. రూ.3,900 గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఐకేపీ, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రతి కార్మికులకు 10 లక్షల సాధారణ భీమ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారందరిని సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఇతర డిమాండ్స్‌తో సమ్మె నిర్వహించినట్టు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ఏదుళ్ళ లక్ష్మి, ఉపాధ్యక్షురాలు గుడిసె పద్మ, మహంకాళి వనజ కుమారి, ప్రధాన కార్యదర్శి గుడిసె సువర్ణ,సహాయ కార్యదర్శి పాకాల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, కోశాధికారి వడ్డేగానీ విజయ, కార్యవర్గ సభ్యులు అంతటి వినోద, చింత కింది సుమతి, బురుగు జ్యోతితో తదితరులు పాల్గొన్నారు.

డిండి : వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కేతావత్ శరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానిక ఏపీవో కార్యాలయం ముందు మండలంలోని వివోఏలు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భయ్యా వెంకటయ్య, మండల గౌరవ అధ్యక్షులు నారాయణ సింగ్, అధ్యక్షులు గుండ్లపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు దేవసాయం, ప్రధాన కార్యదర్శి పోలం మణెమ్మ, కార్యదర్శులు కూన శ్రీను, పుట్టా పుష్పలత, కోశాధికారి దాసోజు నిర్మల, ఫరీదా, పార్వతమ్మ, బొడ్డు రాణి, కుంభ నిర్మల, కేతావత్ వనిత, బి. లక్ష్మి, కే. రజిని, వై. మౌనిక, వి. శ్రీదేవి, కే. అనిత కే. అమృత, పి. మురళి, వి. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఐకెపిలో పనిచేస్తున్న విఓఎ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకెపి వీఓఏల నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు రంగినేని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి గంట మంజుల, కోశాధికారి పానుగంటి పద్మ, కార్యదర్శి లంకలపెల్లి పాపాచారి, ఉపాధ్యక్షుడు అయితగోని గోపాల్, బుసిరెడ్డ, బరిగెల బుగ్గయ్య, యాస మానస, సభినేని కవిత, భీమనపల్లి భారతమ్మ, ఐతగోని సరిత, భాగ్యలక్ష్మి, పోలే శాంతి, వనపర్తి శోభ, డబ్బు జ్యోతి, కరుణ కొడాలి, కల్పన ఒంపు సుమలత, విజయ, కేతావత్ రజిత, కడారి యాదమ్మ, అంగోతు లలిత, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఇందిరా క్రాంతి పథకములో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకులు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివోఏల మండల అధ్యక్షురాలు ఎస్‌కే.సైదా బేగం, వీవోఎల మండల నాయకులు వెంకటమ్మ, కలమ్మ, బిక్షపమ్మ వసుమతి, చంద్రకళ, సుజాత, మమత, అలివేలు, సత్యం, శ్రీలత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



దామరచర్ల

దామరచర్ల : ఐకేపీ వీవోఏలను సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో సోమవారం నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీఓఏల అధ్యక్షులు బజ్జ, కార్యదర్శి అజయ్ కోశాధికారి సంజీవరెడ్డి, సంఘ సభ్యులు అనిత, అరుణ, ఉమా, పద్మ, రమణ మహేశ్వరి, మధుసూదన్, జంగేశ్వరి, పాల్గొన్నారు.



మర్రిగూడ

కేతపల్లి : గ్రామ మహిళా సమాఖ్య వివో ఏ లకు గౌరవ వేతనం నెలకు రూ. 26000 ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. కేతేపల్లిలో సోమవారం వీవో ఏలా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివోఏల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తండు సుమీల, సంధ్య, ప్రధాన కార్యదర్శి కాడింగు వీర భద్రయ్య, కమిటీ సభ్యులు వాణి, రాణి, మరియా, రోజా, భాగ్యలక్ష్మి, మోసం శీను, పద్మ పాల్గొన్నారు.

చండూరు : వీవోఏల సమస్యలు పరిశీలించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు మోగుదాల వెంకటేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సంఘం అధ్యక్షులు పర్సనబోయిన యాదయ్య, కార్యదర్శి మానుక అహల్య, కోశాధికారి పెండ్యాల లలిత, దొంతరగోని శశికళ, కారింగ్ వెంకటమ్మ ,బోయపల్లి అరుణ, సుగుణ, కవిత ,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



డిండి

నకిరేకల్ : దీరకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివోఏ ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివో ఏల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నకరేకల్‌లో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివోఏ లు లలిత, నిర్మల, శ్రీలత, సంధ్యారాణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : వివోఏలకు కనీస వేతనం చెల్లించాలని వివోఏల మండల అధ్యక్షుడు అధ్యక్షుడు మాడం జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివోఏ లు శంకరమ్మ, కవిత, విజయరాణి, చైతన్య, బేబీ, ధనలక్ష్మి, జ్యోతి ,నిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ డానియల్‌కుమార్ జన్మదిన వేడుకలు
నవతెలంగాణ-తుంగతుర్తి

శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న తుంగతుర్తి ఎస్ఐ డానియల్‌కుమార్ సేవలు మరువలేనివని బీఎస్పీ మండల అధ్యక్షులు కొమ్ము జయరాజ్ అన్నారు.సోమవారం స్థానిక ఎస్ఐ డానియల్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా తుంగతుర్తి స్టేషన్‌లో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి మాట్లాడారు.పోలీసుల విధి నిర్వహణ బాధ్యతతో కూడు కున్నద న్నారు.శాంతిభద్రతలను అదుపులో పెట్టి నేరాలను నియంత్రిం చడంలో తుంగతుర్తి ఎస్ఐ సేవలు మరువలేని వన్నారు.ఈ కార్యక్రమంలో కొండ గడుపుల వినోద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

మంగళవారం 18 ఏప్రిల్ 2023

పాఠశాలకు బీరువా బహూకరణ
నవతెలంగాణ-అర్వపల్లి

జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయంలో మౌలికవసతుల కల్పనకు గాను గ్రామస్తులను సంప్రదించగా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అర్వపల్లిలోని సాయిబృందావనం యజమాని తండు శివ దంపతులు స్పందించి బీరువాను విరాళంగా అందజేశారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం అడగగానే మంచి హృదయంతో ప్రతిస్పందించి పాఠశాల గ్రంథాలయం అవసరాలకు బీరువాను విరాళంగా ఇచ్చినందుకు గాను పాఠశాల తరపున ఆ దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం పగిళ్లసైదులు, ఉపాధ్యాయులు రత్నావత్ సుగుణ, గ్వాలికర్ ఇందిర, చొల్లేటి వెంకటేశ్వర్లు, గుంటిమంజుల, ఎల్లుట్ల మధుసూదన్‌రావు, తండుశివ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



సహజకాన్పు కోసం అవగాహన
నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం సహజ కాన్పుల కోసం అవగాహన, గర్భిణులు తెలుసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ మల్లెల వందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాలోత్ బిచ్చునాయక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భం దాల్చిన నాలుగో నెల నుండి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన సహజ కాన్పు అవుతారన్నారు.ప్రతిరోజు ఉదయం పూట,సాయంత్రం సమయంలో వ్యాయామం చేయాలని తెలిపారు.ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పు అయిన వారికి కేసీఆర్ కిట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఉచిత మందులు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూపకుమారి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



అవార్డుతో పాటు రూ.కోటి నగదు అందుకున్న అడిషనల్ కలెక్టర్

- శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జాతీయస్థాయిలో మహిళ స్నేహపూర్వక పంచాయతీ అవార్డు తో పాటు రూ.కోటి నగదును సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగాఢిల్లీలో విజ్ఞాన్‌భవన్‌లో అందుకున్న అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్‌కు,గ్రామ సర్పంచ్ సానుబోయిన రజితకు,పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణిలకు కలెక్టర్ ఎస్.వెంకట్రావు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో వెబ్‌ఎక్స్ ద్వారా ఢిల్లీలో పంచాయతీరాజ్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని లైవ్‌లో తిలకించి కలెక్టర్ అదనపుకలెక్టర్‌తో కలిసి జిల్లా అధికారులందరూ కరతాలధ్వనులతో శుభాకాంక్షలు తెలిపారు.ఏపూర్ గ్రామాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి దత్తత తీసుకొని గ్రామాన్ని పలు రంగాలలో అభివృద్ధిపరిచి జాతీయ అవార్డు రావడానికి కృషి చేసిన మంత్రికి,ఉద్యోగులకి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి ఎన్.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నవతెలంగాణ-నూతనకల్

అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు.గామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్యకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం చూసుకొని కాంటాలను త్వరితగతిన పూర్తి చేసుకుంటూ రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అధికారులందర్నీ గ్రామాలలో జరుగుతున్న జరగనున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పూర్తికాని పనులు ఏమైనా ఉన్నట్లయితే వేగవంతం చేయాలని పేర్కొన్నారు.అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిములకు బట్టలు పంపిణీ చేశారు. మండలకేంద్రంలో జరుగుతున్న సవనమ్మ జాతర పండుగ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ఎంపీడీవో ఇందిర, తహసీల్దార్ జమీరుద్దీన్, వైస్‌ఎంపీపీ జక్కి పరమేశ్ పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత
నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 26 మంది కల్యాణలక్ష్మీ లబ్దిదారులకు ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక ప్రభుత్వపథకాలను ప్రవేశపెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, వైస్‌ఎంపీపీ బోడ్డు సుజాత సైదులు,తహసీల్దార్ రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య, నాయకులు తెడ్డుభాస్కర్,మొుడేవు సురేందర్, మొుండిచింతతండా సర్పంచ్ మోహన్‌బాబునాయక్ పాల్గొన్నారు.

మోడీకి దేశాన్ని పాలించే అర్హత లేదు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-చివ్వెంల

దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టలేని ప్రధానిమోడీకి దేశాన్ని పరిపాలించే అర్హత లేదని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి


చివ్వెంలలో...

కోటగోపి విమర్శించారు.ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్రలో భాగంగా రెండో రోజు చివ్వెంల మండలకేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు 300 రెట్లు పెరిగాయని విమర్శించారు.ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక రాష్ట్రాల్లో దళితులకు దళిత మహిళలకు రక్షణ కరువైందన్నారు.రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడీ రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు.రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం రక్షించుకునేందుకు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటబాట పట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయకులు గోపి, వీరబాబు, ఉప్పల గోపి తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

ఆత్మకూరుఎస్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నాలు చేస్తుందని, దళితులందరూ ఐక్యంగా మనువాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు.కేవీపీఎస్ రాజ్యాంగ రక్షణ యాత్రలో భాగంగా రెండో రోజు ఆత్మకూరుఎస్ మండలకేంద్రంలో, నెమ్మికల్ గ్రామంలోని దళితవాడలో జరిగిన సభలలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు యాతాకుల వెంకన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు ఈదయ్య, సైదులు, మల్లయ్య, సందీపు, నాగయ్య, జలగంబిక్షం, స్టాలిన్, వెంకన్న, కనకమ్మ, గోపి, వీరబాబు, అభి, ఉప్పల గోపి, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కేంద్రంలో అధికారంలో ఉన్న మనువాద పాలకులు రాజ్యాంగాన్ని


అర్వపల్లిలో...


మోతెలో...

మార్చాలని కుట్ర చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోట గోపి అన్నారు.ఆసంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలో ప్రారంభమైన రాజ్యంగ రక్షణ యాత్ర జాజిరెడ్డిగూడెం మండలకేంద్రానికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరిరాంబాబు, పిండిగగోపి,ఉప్పలగోపి, కేవీపీఎస్ మండల నాయకులు కొమ్మువిజయ్,సిగవెంకన్న,దేవరకొండ బాలయ్య, సర్దార్, దాసరి అనిత తదితరులు పాల్గొన్నారు.

మోతె: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు.కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'మనువాదాన్ని మట్టు పెడదాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం' అనే నినాదంతో ఈనెల 16న జిల్లా కేంద్రంలో ప్రారంభమైన జీపు ప్రచారజాతా సోమవారం మండలకేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఎస్సీ కమిటీ హాల్ వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, సీఐటీయ మండల కన్వీనర్ కాంపాటి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రాంబాబు, సీఐటీయూ సీనియర్ నాయకులు గుంటగాని ఏసు, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు కిన్నెరపోతయ్య, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బూడిద లింగయ్య, నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, డీవైఎఫ్ఐ సీనియర్ నాయకులు కొమ్ము క్రాంతికుమార్, దోసపాటి వెంకన్న, పి.గోపి, శ్రీను, రమేశ్, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నా



నవతెలంగాణ-కోదాడరూరల్

ధాన్యం కొనుగోలుకేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయాలని కోదాడ - ఖమ్మం ప్రధాన రహదారిపై తమ్మర రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన కోదాడ పీఏసీఎస్ పరిధిలోని తమ్మర గ్రామశివారులో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.కేంద్రంలో రైతులు వడ్లు కొనుగోలు చేయాలని కుప్పలు పోశారు. కానీ ఇంతవరకు మిల్లు అలాట్మెంట్ చేయలేదన్నారు.ట్యాబ్‌లో రైతుల వివరాలు కూడా లేవన్నారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారన్నారు.దీనికి తోడు వాతావరణం కూడా సరిగాలేదని, ఎప్పుడు వర్షం పడుతుందో తెలియడం లేదని రైతులు ఆవేదన పడుతున్నారన్నారు.దీంతో ఆగ్రహించిన రైతులు కోదాడ- ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.దీంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు ఆగాయి.విషయం తెలుసుకున్న అనంతగిరి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని రైతులను ఆర్డీఓ కార్యాలయానికి తరలించారు.మంగళవారంలోగా మిల్లును అలాట్మెంట్ చేస్తామని ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని ఆర్డీఓ కిషోర్‌కుమార్ హామీతో వెనుదిరిగి వెళ్లారు.మంగళవారం కూడా ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోతే బుధవారం పెద్దఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

నరేశ్ కుటుంబానికి అండగా ఉంటా

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

కుషాయిగూడ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన రిటినేని నరేష్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు.అగ్ని ప్రమాదంలో నరేష్‌తో పాటు భార్య సుమ చిన్న కుమారుడు సాస్విక్ మృతి చెందిన విషయం తెలిసి వెంటనే స్పందించి తన పర్సనల్ సెక్రెటరీతో తక్షణ సహాయం కింద రూ.లక్ష,నరేష్ తల్లిదండ్రుల ఆరోగ్య ఖర్చుల కింద రూ.25 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఫోన్‌లో నరేష్ తండ్రి జెన్నయ్యతో మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.మేనత్త దగ్గరకు వెళ్ళి ప్రాణాలతో బయట పడి ఉన్న పెద్ద కుమారున్ని తాన దత్తత తీసుకొని బాబు చదువు పూర్తి అయ్యే వరకు అన్ని చూసుకుంటానని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్త కృష్ణమూర్తి, సర్పంచ్ బరపటి ఉపేందర్,నాయకులు రేటినెని వెంకటయ్య, తీగలి



వెంకన్న,దగ్గుల మల్లయ్య,దుగ్యాల కిషన్‌రావు,నల్లాని కిషన్‌రావు నలమాస ఉపేందర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలభివృద్ధి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిబిక్షం అన్నారు.సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వడం వలన అన్ని గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులకు ఎంపిక కావడం జరిగిందన్నారు.సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు పలు,సమస్యలపై అధికారులను నిలదీశారు.ఇమాంపేట ఎంపీటీసీ మామిడి కిరణ్ మాట్లాడుతూ జన ఆరోగ్య సమితి నూతన పథకాన్ని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.కేసారం ఎంపీటీసీ వాంకుడోత్ బాలాజీ మాట్లాడుతూ ఐకేపీ సెంటర్లలో ధాన్యంకొనుగోలు త్వరగా ప్రారంభించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.సమీపంలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని కోరారు.ఐకేపీ కేంద్రాలలో మంచినీటి సౌకర్యం,టెంట్ సౌకర్యం కల్పించాలన్నారు.లక్ష్మీతండా సర్పంచ్ లునావత్ సూర్యానాయక్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా మంచినీరందించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎంపీపీ,జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామాలలో క్షేత్ర పర్యటన చేయగా మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా గ్రామాలలో అందడం లేదని ప్రజలు తమ దృష్టికి కూడా తీసుకొచ్చారని, సంబంధితశాఖ అధికారి భరత్‌ను హెచ్చరించి పది రోజులలో నీటి సమస్య పరిష్కరించాలని సూచించారు.ఆయిల్‌ఫామ్ తోటలను రైతులు సాగు చేసే విధంగా ఉద్యానవన శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులకు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గోపి అవగాహన కల్పించి, ఒక యూనిట్ విలువ ఒక లక్షా75 వేలకు గాను లబ్దిదారుడు రూ.43,750 రూపాయలు తన వాటా బ్యాంకులో జమ చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన గేదెలు నేటికీ కొంతమందికిపంపిణీ కాకపోవడం కారణమేమని ఎంపీటీసీ బాలాజీ డాక్టర్ గోపిని నిలదీశారు.సంబంధిత పథకం గురించి సంబంధిత ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సంప్రదించాలని డాక్టర్ గోపి స్పందించారు.రామన్నగూడెం సర్పంచ్ కత్తుల మల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ వైర్లు కిందికి ఉండి ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురాగా ఏఈ అనిల్‌కుమార్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, సూపరింటెండెంట్ లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ హామీద్‌కు పరామర్శ
నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి హమీద్‌కు ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ జరిగినందున బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి పరామర్శించారు.సోమవారం పట్టణంలోని నయానగర్‌లోని ఎండి హమీద్ నివాసానికి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు రోజువారి కార్యకలాపాలలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. పరామర్శించిన వారిలో అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాసరెడ్డి, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, పీఆర్టీయూ నాయకులు రిటైర్డ్ పధానోపాధ్యాయులు ఎండి ఖలీల్ అహ్మద్ ఉన్నారు.





యాదవులకు గొర్రెల పంపిణీపై అవగాహనా సదస్సు
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం గొర్రెల పంపిణీపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అద్భుత పథకం అన్నారు.ఈ పథకం ద్వారా యాదవులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని మున్సిపాలిటీలలో వ్యవసాయ ఆధారిత రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు.ఈ మున్సిపాలిటీలలో ఉన్న యాదవులకు కూడా గొర్రెల పంపిణీ చేయాలని తాను సీఎం కేసీఆర్‌తో మాట్లాడానన్నారు.రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం త్వరలో జరుగుతుందని, కార్యక్రమంలో అర్హులైన వారికి ఎవరికైనా రాకున్నట్లయితే వారికి కూడా గొర్రెలు పంపిణీ అయ్యే విధంగా చూస్తానన్నారు. బ్యాంకర్లు ఇబ్బంది పెట్టకుండా తాను మాట్లాడుతానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి డి.శ్రీనివాస్,వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు
నవతెలంగాణ-అర్వపల్లి

రంజాన్ మాసంసంధర్భంగా మండలకేంద్రంలోని మసీదులో ముస్లింసోదరులకు జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అంజరెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, దేవాలయ చైర్మెన్ చిల్లంచెర్ల విద్యాసాగర్,మైనార్టీ కోఆప్షన్ సభ్యులు హమీద్, గ్రామశాఖఅధ్యక్షుడు కడారినరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్,నాయకులు మామిడాల రాజలింగం, బైరబోయిన పెద్దయ్య,దావులలింగయ్య, పులిచెర్ల ప్రభు, పులిచెర్ల కృష్ణమూర్తి, దాసరి ఉషయ్య,పులిచర్ల యాదగిరి, ముస్లిం నాయకులు ఎండి.నజీర్, ఎండీ .జహంగీర్, ఎస్‌డి.యాకుబ్, ఎండీ.అమిన్, జమాల్,సలీమ్, ఘనీ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి
నవతెలంగాణ-తుంగతుర్తి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబ్రెషన్ కాలం పూర్తయిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని మండల పంచాయతీ కార్యదర్శులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌కు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావుకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు.ఈ మేరకు 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, మరణించిన కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో ఈనెల 28వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు జగదీష్, కార్యదర్శులు రమేష్, భీమారెడ్డి, కృష్ణ, శ్వేత, చైతన్య, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, దత్తు పాల్గొన్నారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మీ పథకం
నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే దృఢసంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు.సోమవారం మండలపరిధిలోని 40 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావుతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.ఇప్పటివరకు తుంగతుర్తి మండలంలో సుమారు 14 కోట్లా 25 లక్షలా 75 వేల రూపాయల చెక్కులను అందేశామన్నారు.అనంతరం ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్‌మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎం డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి,తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తుంగతుర్తి ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని సోమవారం జాయింట్ కలెక్టర్ కు గ్రామస్తులు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామోదర్ గౌడ్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల రాజకుమార్ ,కోరమైన సురేష్, సంగి నరసింహ, పొట్ట భాస్కర్ ,ఎర్రోళ్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ - భువనగిరి

పోచంపల్లి మండలం పిల్లయిపల్లి గ్రామమంలోని ఎరుకల నాంచారమ్మ గుడి,జాతర పనులను డీఆర్‌డీఏపీడీ , ఇన్‌చార్జి గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ రెడ్డి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్‌లతో కలిసి సోమవారం సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో ప్రజలు ఇబ్బందులు జరగకు తగు చర్యలు తీసుకుంటా నన్నారు. జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాడి సురేష్ మాట్లాడుతూ గ్రామ చివర నుండి నాంచారమ్మ గుడి వరకు సీసీ రోడ్డు, ప్రహరీ గోడ, కనీస వసతులు కల్పించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామం స్థానిక నాయకులు కుతాటి మహేష్, కుతాటి యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాలులో యాసంగి 2022-23 ధాన్యం కొనుగోళ్ల కోసం ఏర్పాట్లపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ బుధవారం నుండి రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 2 లక్షల 90 వేల 908 ఎకరాలలో వరి సాగు చేసినట్టు తెలిపారు., 6 లక్షల 9 వేల 972 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అంచనాగా ఉందని, ఇందులో 5 లక్షల మెట్రిక్



టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావచ్చని అంచనా ఉందని తెలిపారు. జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్ళు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టెంట్ సౌకర్యం, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవి భూపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లై డిఎం గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సహకార అధికారి పరిమళాదేవి, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ సెక్రెటరీ పసునూరి నాగభూషణం, కోశాధికారి వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమకొండ ఉపేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు దాసి శంకర్, జిల్లా కమిటీ సభ్యులు యేలుగల కుమారస్వామి పటేల్ అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ,తమిళనాడు, కేరళ ప్రభుత్వాల మాదిరిగా వర్కింగ్ జర్నలిస్టులకి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలన్నారు. సీనియర్ నాయకులు మొరిగాడి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యేలుగల కుమార స్వామి పటేల్ , కుళ్ళ సిద్దులు,ముల్లెక్కల రవికుమార్, సిరిగిరి స్వామి, సీసా సాయిరాం, మంచన మల్లేశం , పోతుగంటి సంపత్, భైరపాక స్వామి, ఎర్రోజు రాజు, శ్రీకాంత్ గంగాధరి శ్రవణ్ కుమార్, గుండు మధుసూదన్ , సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి. ఎంఏ ఇక్బాల్, టీఆర్‌టీపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు, గ్రంధాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, ఆలేరు పట్టణ మాజీ ఇంచార్జ్ సర్పంచ్ దాసి సంతోష్, సీపీఐ, బీజేపీ, టీడీపీ, సీపీఐఎం ఎల్‌నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేను ప్రజా సేవకున్ని

- హాత్ సే హాత్ జోడయాత్రలో బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

తాను రాజకీయ నాయకున్ని కాదని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేసే సేవకున్ని మాత్రమే అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఆలేరు ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం హత్ సే హత్ జోడపాదయాత్ర పట్టణంలోని యాదగిరి పల్లి, బుడిగ జంగాల కాలనీ ,ఎస్సీ కాలనీ లో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రజాసమస్యల్ని ఐలయ్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల ను ఉద్దేశించి



మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ చేసిన మోసాలను తెలియజేపేందుకే పాదయాత్ర చేస్తున్నామన్నారు. రెండు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా హింస మత ద్వేషంతో బిజెపి దేశాన్ని చీల్చుకుంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 135 రోజులు పాదయాత్ర చేశాడన్నారు.ప్రేమ శాంతి ఐక్యత నినాదంతో రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా టిపిసిసి పిలుపుమేరకు ఆలేరు నియోజకవర్గంలో జోడో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయకపోవడంతో అన్నదాతలో అప్పుల్లో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి ,మండల అధ్యక్షుడు బాలరాజు ,పట్టణ అధ్యక్షుడు బిక్షపతి ,కౌన్సిలర్లు సరోజ ,ముక్కర్ల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు ఆరే యాదగిరి ,ఆకుల గణేష్ ,కలకుంట్ల శేఖర్ ,గుండు నరసింహ ,గుడ్ల నరేష్ ,గుండు జ్యోతి , బూడిద భాస్కర్,నందు ,సుగుణమ్మ ,గుండ్లపల్లి కరణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇటీవల నిర్వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నారాయణపురం గ్రామ సర్పంచ్ శ్రీహరి పేరును ఆహ్వాన జాబితాలో చేర్చకుండా కుట్రపూరితంగా వ్యవహరించిన ఎంపీడీఓ,తహసీల్దార్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి సోమవారం జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,గుండమల్ల సతీష్,,ఉప్పల రాజయ్య,చిలువేలు శంకర్,వీడెం సాయి కిశోర్,గొల్లురి గణేష్ సాగర్,డాక్టర్ లింగస్వామి,అంతటి ఇస్తారి, సికిలమెట్ల ప్రభాకర్,మందుగుల



సాయికిరణ్,ఏలే భాస్కర్,వలిగొండ యాదయ్య ,చిలువేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసిన పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్టు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు 150 కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం 29మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను, తన సొంత డబ్బుతో పోచంపల్లి పట్టుచీర, దోతి టవల్ని ఆడపడుచు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి కోటపుష్పలత వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, తహసీల్దార్ వీరా భాయ్, ఎంపీడీవో బాల శంకర్ ,ఆర్ఐ వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

18ఏండ్లు పైబడిన వారు ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్లె దావకాన డాక్టర్ జయశీల అన్నారు. సోమవారం మండలంలోని కంది గడ్డ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో 300 మందికి గాను 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కండ్లద్దాలు 42 మందికి ఆర్డర్ ఇచ్చారు. 56 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, నిర్మల, ఆశా వర్కర్లు మాధవి, సంతోష ,వైష్ణవి సిబ్బంది మధు ,కళ్యాణి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవాలి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్ కు పూర్వం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్ అధ్యక్షతన జరిగిన గ్రామ కమిటీ, యువజన, అనుబంధ కమిటీ ల సమావేశంలో ఆయన మాట్లాడారు.టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలపడుతుందన్నారు. వర్గాలకు తావులేకుండా కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకుపోతున్నరన్నారు. ఈ కార్యక్రములో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య,ఎండీ అక్బర్ అలీ,బీసీ సెల్ అధ్యక్షులు రతిపల్లి యాదయ్య,ఐతరాజు చంద్రయ్య,గూడూరు వెంకట్ రెడ్డి,జక్కార్తి సత్తయ్య,జింకల మారయ్య,ఎర్ర వెంకటేష్, బిట్టు సత్తన్న,రాచకొండ రమేష్,మినుగు గోపాల్,చాపల నర్సింహా,గుత్తా రవీందర్ రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి,కురుమిద్దె గోపాల్,సుర్వి ముత్యాలు,కేశని గోపాల్, నల్లబోతు సురేష్, అశోక్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల షెడ్లు నిర్మించాలి :జీఎంపీఎస్



భువనగిరిరూరల్ :ప్రభుత్వ భూములలో సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నర్సింహ్మ, మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున గొర్రెల పెంపకం సహకార యూనియన్ భూదాన్ పోచంపల్లి గ్రామ సభ్యులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి పోచంపల్లి గ్రామ రెవిన్యూ శివారు సర్వే నెంబర్ 620లోని గొర్రెల షెడ్లు నిర్మించుకొనుటకు ఎ.1-20 గుంటల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించడం వల్ల వీధి కుక్కలు , దొంగల నుండి మూగజీవాలకు రక్షణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల బుచ్చయ్య, చంద్రయ్య, జెట్ట లింగస్వామి, గడ్డమీది రాములు, మచ్చ ప్రభాకర్, కొడె రమేష్, బాతుక లింగయ్య, కొమురయ్య, ఐలయ్య, నెట్టు నరేందర్ పాల్గొన్నారు.

విద్యను వ్యాపారంగా మార్చారు

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. .సోమవారం మండలంలోని కొల్హూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఎస్పిఎస్ పేపర్ లీకేజీ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హస్తం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా పేపర్ లీకేజీల బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సెంటర్ చైర్మెన్ దశరథ, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు దీప ,నాయకులు గణేష్, రంగయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థకు బంగారు నంది అవార్డు

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవలను గుర్తించిన జీఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస రాజు ఆదివారం సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇడెం స్వరూప సేవా సంస్థకు జాతీయ బంగారు నంది అవార్డ్స్ ఆత్మీయ సత్కార జ్ఞాపిక లో భాగంగా బంగారు నంది అవార్డును దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా సేవ సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ ఆయన సతీమణి ఇడెం రాధలు అందుకున్నారు. నందమూరి తారక రామారావు సతీమణి లక్ష్మీ పార్వతీ చేతుల మీదుగా ఇడెం శ్రీనివాస్ కు చెందిన ఓ నేతన్న కథ పాటల సిడిని



ఆవిష్కరించారు.ఈ పురస్కారం రావడంతో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతపరచడానికి ప్రోత్సాహాన్ని అందించినట్లు అయిందని ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు.

ఆసిఫ్ నహార్ కాలువలో సాగునీటిని నిలుపుదల చేయాలని వినతి



నవతెలంగాణ- రామన్నపేట

ఆసిఫ్ నహార్ కాలువలో నీరు ప్రవహించడం వల్ల వరి చేల్లలోకి జాలు ఏర్పడి చేతికొచ్చిన వరి పంటను కోసుకోలేని పరిస్థితి నెలకొన్నందున కాలువలో నీటి సరఫరాను మే నెల చివరి వరకు నిలుపుదల చేయాలని మండలంలోని కక్కి రేణి గ్రామ రైతులు సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ డీఈ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వినతి పత్రం అందజేసిన వెంటనే స్పందించిన డీఈ అధికారులను ఫీల్డ్ మీదికి పంపించి ఆపివేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నెబోయిన లింగస్వామి, పిట్ట శ్యామ్ రెడ్డి, గుండాల మల్లేష్, మద్దేగళ్ళ నవీన్, వేముల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సయ్యద్ వహిదా, పోతురాజు చంద్రయ్య గుండె శివమ్మ చిరవి పోచమ్మ కుటుంబ సభ్యులను సోమవారం బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదేశానుసారం ఇటీవల చనిపోయిన బోడ మైసయ్య కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు..ఈ కార్యక్రమంలో బోడ మహేష్ ,ఉప సర్పంచ్ మొగులయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఉమా శంకర్ ,రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిక్షపతి, రామచంద్రయ్య, కుమార్ ,కృష్ణ, బాబాజీ, నర్సింగరావు, వెంకటేష్ ,భాస్కర్,



ఆనందం, నాగరాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మృతిచెందినచౌడబోయిన రాజయ్య కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో చౌడబోయిన నరసయ్య ,శేఖర్ ,మల్లేష్ ,చందు, కనకయ్య, ఉమాపతి, ప్రభాకర్ ,అశోక్ ,స్వామి, సత్యనారాయణ, నరసయ్య ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

నిత్యావసరాలు పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

అత్యంత భక్తి శ్రద్ధలతో 30 రోజుల పాటు ఉపవాసా దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భువనగిరి ఆర్డీవో ఎంవి భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి ఎఎంఆర్లో షాదిఖానలో మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు,వక్ఫ్ బోర్డు ఆఫీషియల్ మెంబర్ ఎండీ ఇంతియాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి కోసం కృషి చేస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ను అభినందిచారు. ఆర్డీవోను శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ మైనార్టీ నేతలు,జర్నలిస్టులు మహమ్మద్ రఫీ,మహమ్మద్ షానూర్ బాబా,రేయ్యాన్, వసీమ్ పాల్గొన్నారు.



ఎస్సీల భూదాన్ భూములు కాపాడాలని వినతి

నవతెలంగాణ -రాజాపేట

రాజంపేట మండలంలోని బొందుగుల గ్రామంలో 1979లో 177 సర్వే నెంబర్లో 15 ఎకరాల భూమిని ఎస్సీలకు ప్రభుత్వం పంపిణీ చేసిందని , భూమిని ధరణి పోర్టల్ రావడం ద్వారా కబ్జాకాలం తొలగిపోవడంతో ఎస్సీలకు అన్యాయం జరిగిందని తెలిపారు .ఎస్సీలకు కేటాయించిన 15 ఎకరాల భూమిని ఇటీవల అదే గ్రామం చెందిన బంధువుల నరేందర్ రెడ్డి సుమతమ్మ బంధువుల కుంతల్ రెడ్డి అనే వ్యక్తులు రోడ్ల వెంకటరామిరెడ్డికి అమ్మడం జరిగింది ఇన్ని రోజులుగా కాస్తు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న ఎస్సీలకు అన్యాయం జరిగిందని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్



నాయకులు కొల్లూరి ప్రభాకర్ ,ముక్క రవి ,కొండూరు స్వామి, కొమ్ము ప్రకాష్, సరిత,నర్సింలు ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి గింజలు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు టౌన్

శ్రీకృష్ణ పాల ఉత్పత్తి దారుల, పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం పాల సెంటర్ ఆవరణలో ఆలేరు మదర్ డైరీ నుండి ఉచితంగా వచ్చిన గడ్డి గింజలను పాల సంఘం



అధ్యక్షుల మల్ రెడ్డి, సాంబిరెడ్డి , గడ్డి గింజలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మొరిగాడి అశోక్ , జల్లి నరసింహులు , దూడల సురేష్ , పి బలరాం , దేవేందర్ , బర్ల సిద్ధిరాములు , కోనాపురం సుధీర్ , గాండ్ల చంద్రయ్య జూ కంటి శంకర్, ఎలుగల పాపయ్య పోతిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

సిద్దార్థ ఐటీఐలో జాబ్ మేళా

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక సిద్దార్థ ఐటీఐలో జాబ్ మేళా సోమవారం నిర్వహించారు. ఈ మేళా కార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థుల పాల్గొన్నారు. 62మంది విద్యార్థుల సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కట్ట మోహన్ రెడ్డి తెలిపారు. ఆలేరు ఐ టి ఐ కన్వీనర్ హరి కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు

రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మండలకేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీ చైర్మెన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావుతో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు.రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం అందచేయడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతులకు 24గంటలు ఉచిత కరెంట్, ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులు తమ కళ్లాల వద్దనే ఆరబోసి, నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకురావాలన్నారు.జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కొనుగోలుకేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు.అనంతరం మండలపరిధిలోని వెలుగుపల్లి, అన్నారం, సంగెం, గుడితండా, ఎఫ్‌పీసీ తుంగతుర్తి, గానుగబండ, బండరామారం గ్రామాలలో ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు నల్లు రామ చంద్రారెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్,ఏపీఎం నర్సయ్యగౌడ్, సీసీలు కొమ్ము యుద్దయ్య ,నర్మద, గడ్డంగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండసీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరిశ్రీను, గౌడ్‌చర్ల సత్యనారాయణ, తునికి సాయిలు, గుండగాని దుర్గయ్య, మల్యాల రాములు పాల్గొన్నారు.

నాగారం: మండలకేంద్రంలో ఎమ్మెల్యే గాదరి



తుంగతుర్తిలో...

కిషోర్‌కుమార్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, వైస్‌చైర్మెన్ యారాలరాంరెడ్డి, ఎంపీపీ కూరంమణివెంకన్న, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మండలనాయకులు దోమల బాలమల్లు,ఈరేటి అంజి, చిప్పలపల్లి సోమయ్య,తరాల అంజనేయులు, అనంతుల సత్తయ్య, కన్నెబోయిన మల్లేష్,ఏపీఎం ఆనంద్, వీబీకే సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనే రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీరప్రసాద్ యాదవ్, వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవాని



మోతెలో...

శ్రీనివాస్‌గౌడ్,సర్పంచ్ పాలెల్లి సురేష్, సీహెచ్‌ఓ చరణ్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు దశరథ రామా రావు,విద్యాకమిటీ చైర్మెన్లు తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు,వార్డు సభ్యులు సందీప్‌రెడ్డి,జీడి సుందర్,జీడి మహేష్, డాక్టర్ మణిరత్నం లు, పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని అడివెంల గ్రామంలో ధాన్యంకొనుగోలుకేంద్రాలను ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీరప్రసాద్ యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, సర్పంచ్ పెరుమాండ్ల పద్మవెంకటయ్య, ఉపసర్పంచ్ యాదగిరి, సీఈఓ రామస్వామి, ఎన్‌డీసీఎంఎస్ నిర్వాహకులు చిర్రబోయిన వెంకన్న,వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ :మండలంలోని పాతర్లపహాడ్, ఇస్తాళ్లపురం, తుమ్మలపెన్‌పహాడ్, బొప్పారం గ్రామాల్లో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ముద్దం కృష్ణారెడ్డి, తూడినర్సింహారావు,ఏపీఎం మంజుల, సీసీలు నగేష్, చందునాయక్, సర్పంచులు లావణ్య, మల్లయ్య, ఎల్లాచారి, ఎల్లయ్య, ఎంపీటీసీలు ఇందిర, ఉపేందర్, లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నారాయణగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, తహసీల్దార్ శేషగిరిరావు, ఆర్ఐ దైద స్వప్న, సీఈవో అలకుంట్ల సైదులు, నాయకులు ధనియాకుల సత్యనారాయణ, పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, కొండ జానకిరాములు, కట్ల నాగార్జున, వీరారెడ్డి, బజార్, రాంరెడ్డి, నారాయణరెడ్డి, మామిడి శీను, సోషల్ మీడియా బాలుమల్లు రవియాదవ్ పాల్గొన్నారు.

అనంతగిరి: రైతులు కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకొవాలని ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో అమీనాబాద్, అనంతగిరి, శాంతినగర్, బొజ్జగూడెం గ్రామాలలో యాసంగి ధాన్యం కొనుగోలు సేర్ప్



నాగారంలో..

కేంద్రాలు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, శాంతినగర్ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, శాంతినగర్ ఎంపీటీసీ, కరిశ అనూష, బొజ్జగూడెం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు,వైస్‌సర్పంచ్ మాంద్రవత్ ప్రసాద్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాసరావు,కార్మిక సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, ఏపీఎం లక్ష్మీ పాల్గొన్నారు.

తిరుమలగిరి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలపరిధిలోని తొండలో ఐకేపీ, తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ రమణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణానాయక్, వజ్జె శంకర్, బత్తులశ్రీధర్, తొండ గ్రామసర్పంచ్ శాతవాహనరావు పాల్గొన్నారు.

మోతె: అన్నదాతల పండించిన ప్రతి గింజ ను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మండలంలోని సిరికొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో,మండల పరిధిలోని నామవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మెన్ కొండపల్లి



అనంతగిరిలో...

వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు శీలం సైదులు, డైరెక్టర్లు కొత్త భీష్మారెడ్డి, పందిరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ తండు యాదమ్మ, మల్సూర్, ఎంపీటీసీ దైదపున్నమ్మ, సీఈవో బాణాల అనంతరెడ్డి, బ్యాంకు సిబ్బంది గూని శ్రీను,పజ్జూరి మధు, తొట్ల సతీష్, కె.శ్రీను పాల్గొన్నారు.

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. మండలపరిధిలోని ఎడవల్లి, తాళసింగారం, సోమ్లాతండా, టీక్యాతండాలలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు,సర్పంచ్ చూడి లింగారెడ్డి, సర్పంచ్ కొచ్చర్ల బాబు గూగులోతు శంకర్‌నాయక్,నర్సింహ, ఎంపీటీసీ ఏర్పుల నరేష్, ఏపీఎం కరుణాకర్, మండల వ్యవసాయ అధికారి మురళిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారిణి శ్రావణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, నాయకులు పన్నాల సైదిరెడ్డి, చౌగాని యాదగిరి, జటంగి వెంకన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెండోవిడత 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలపరిధిలోని బండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం యందు 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు సోమలక్ష్మీ, ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సుమతారాణి, సూపర్‌వైజరు రామచంద్ర, లలిత, పంచాయతీ కార్యదర్శి గోగుల నాగరాజు, సరిత, వెంకటమ్మ, రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేలాదిమందికి వెలిగునిస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు.మండల పరిధిలోని నారాయణగూడెం, దోసపాడు గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మండలి మల్లయ్య, దొంగరి సుధాకర్, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకి రాంరెడ్డి, హెచ్‌ఈఓలు చంద్ర శేఖర్, శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, పొదిలనాగార్జున, ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, మామిడి నాగయ్య, నిమ్మల ప్రవీణ్, ఏఎన్ఎం లక్ష్మీ, సుభద్ర, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోనే 20వ వార్డులో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం శిబిరాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో కంటి వెలుగు కూడా ఒక అద్భుత పథకం అన్నారు.పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించి అవసరమైనటువంటి వారికి అద్దాలు పంపిణీ చేస్తూఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తూ కంటి వెలుగును ప్రసాదిస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఋన్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు,వండ్ల హుస్సేన్, ఇందిరాల రామకృష్ణ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు అన్నారు. పట్టణంలోని స్థానిక 18 వ వార్డులో శ్రీ చైతన్యస్కూల్ ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అంధత్వనివారణే ధ్యేయంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో కర్రి శివసుబ్బారావు,మల్లు జగన్నాథరెడ్డి, కంబాల ప్రసాద్,దానాల వెంగయ్య, గరినే శ్రీధర్, గురుమూర్తి, కత్తినాగిరెడ్డి, వేణు, తోమారెడ్డి, వైద్యులు వేణుగోపాల్, సందీప్, ప్రణీత, రజియా, మదార్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట రూరల్ సీఐ సోమనారాయణసింగ్ అన్నారు.సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్‌చార్జి, సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సీఐ సోమనారాయణసింగ్ సహకారంతో సూర్యాపేట రూరల్ ఎస్సై సాయిరామ్ పీజీఎఫ్ కాలేజీలో షీ టీమ్స్ గురించి,సైబర్ నేరాలపై అవగాహన,మానవ అక్రమ రవాణా గురించి,మహిళలు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, మానవ అక్రమరవాణా, లింగ వివక్ష గురించి,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్‌నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా, వంటి అంశాల గురించి ఆటాపాటల ద్వారా నర్సింగ్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ ముత్తయ్య, షీ టీం సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, కానిస్టేబుల్ శివరాం, షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, పీజీఎఫ్ కాలేజీ డైరెక్టర్ ఫాదర్ కరుణాకర్, స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది లింగానాయక్, మురళి, శ్రీనివాస్, మజీద్, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య చారి, నాగార్జున,కృష్ణ , గురులింగం పాల్గొన్నారు.



ప్రభుత్వరంగసంస్థలను పెట్టుబడిదారులకు అమ్మేస్తున్న మోడీ

నవతెలంగాణ-నూతనకల్

దళితులకు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను తొలగించాలని కుట్రలో భాగంగానే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు మోడీ ప్రభుత్వం అమ్మి వేస్తుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. మండలకేంద్రంతో పాటు, శిల్పకుంట్లకు చేరిన కేవీపీఎస్ రాజ్యాంగ రక్షణ యాత్రనుద్దేశించి మాట్లాడారు.ఈ యాత్రకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ యాత్రలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు,కేవీపీఎస్ నాయకులు పోలేపాక నగేష్, బత్తుల తిరుమలేష్, బొజ్జ శ్రీనివాస్, పోలేపాక శ్రీనివాస్, లింగయ్య, శివ, అరవింద్, పిండిగ గోపి, ఉప్పలగోపి, దున్నా అభి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర సంక్షేమ ఫలాలపై అవగాహన

నవతెలంగాణ -ఆలేరురూరల్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని వర్టురు గ్రామంలో బూతు నెంబర్ 216లో శక్తి కరణ్ అభివర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుమలరెడ్డి, మండల కార్యదర్శి శ్రీధర్ రెడ్డి ,నరేష్ ,మచ్చయ్య, కుమార్ ,మురళి ,శ్రీను ,నరేందర్ ,జయసుధ, రాజిరెడ్డి ,మోహన్ రెడ్డి ,అంజయ్య, సాయి రెడ్డి, సత్తయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

లైట్ మోటార్స్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బందెల సుభాష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం యూనియన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, బేజని రవి, ముత్యం రామచందర్,ఎండి అంకుస్, ఎండి అబ్బాస్,సిహెచ్ ఉపేందర్, శ్రీరాములు, నాని తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న భూనిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన సోమవారం 32వ రోజు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జీ శంకర్ నాయక్ , ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



చిన్నారిని ఆశీర్వదించిన హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేషన్ పట్టా బద్రుల, ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి సుదగాని ఫౌండేషన్ చైర్మన్, సుదగాని హరీష్ శంకర్ గౌడ్ ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, నాగారం లోని వి.ఆర్.ఆర్ కన్వెన్షన్ లో సన్నిహితులు డాక్టర్ పబ్బు నవీన్ గౌడ్, డాక్టర్ లక్ష్మీ ప్రగతి కుమారుడు వేదాంశ్ , పబ్బు సత్యం గౌడ్ మనవడి మొదటి జన్మదిన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని అక్షింతలతో ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఎరుకల వెంకటేష్ గౌడ్, చామకూర శ్రీధర్, కూరెళ్ళ రాజు, సిద్దు , సుధా గాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని మునిరాబాద్, ప్యారారం, తిమ్మాపూర్, సోలిపేట, కంచల తండా, చీకటిమామిడి ,రామస్వామి తండా, వాలు తండా, గోవింద్ తండా, కేకే తండా, పీజీ తండా, మర్యాల, మాచన్ పల్లి, నాయక్ తండా, లక్ష్మీ తండా, గ్రామాలలో 39 మందికి ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణ చెక్కులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీ ,ఆర్ ఐ వెంకటరెడ్డి, ఏ ఎస్ ఓ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పోలగౌని వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాల నరసయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ -రాజాపేట,

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్ ని విడుదల చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 250 ఒకటవ రోజుకు చేరింది ఈ దీక్షకి చల్లురిచిన్నపోచయ్య, ఎలగందులశ్రీనివాస్ కటకంప్రశాంత్ శ్యామలభాస్కర్ ,కుందనపల్లిరాజు, బందారీరాజు ,తుంగబాలరాజు ,కటకంశ్రీనివస్, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్ , కటకంనగేష్ కటకంగణేష్ ,కటకంశివ సంఘీభావం తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని సీపీఐ పాదయాత్ర

• సీపీఐ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీ నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ మునుగోడు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఈ నెల 20 నుండి మే 5 వరకు మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీ నెల్లికంటి సత్యం తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపిణీలో, రాష్ట్ర విభజన హామీలను అమలుచేయకుండా తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు సుదీర్ఘకాలంగా ఉద్యమించిన ఫలితంగా చేపట్టిన ఎస్ఎల్‌బీసీ సొరంగ పథకం, డిండి లిఫ్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు నికర జలాలు లేకపోవడంతో మిగులు జలాలపై చేపట్టిన ప్రాజెక్టులుగా మిగిలిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్‌చేశారు. పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ



సమావేశంలో పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య పాల్గొన్నారు.



టీడీపీ బడుగు, బలహీనవర్గాల కోసం స్థాపించిన పార్టీ

టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ర్జీ జక్కలి అయిలయ్యయాదవ్

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలుగుదేశంపార్టీ బడుగు, బలహీనవర్గాల కోసం స్థాపించిన పార్టీ అని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీ జక్కలి అయిలయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని 1వ వార్డులో ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. టీడీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. టీడీపీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని, పటేల్, పట్వారీ వ్యవస్థ నిర్మూలన ద్వారా మండలిక వ్యవస్థ ఏర్పాటై ఎంఆర్‌ఓ, ఎంపీడీఓ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఏర్పాటుచేసినట్టు తెలిపారు. రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, వృద్ధాప్య పింఛన్ తదితర పథకాలన్నీ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే వచ్చాయన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్య, నల్ల పర్వతాలుయాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు చిలివేరు నర్సింహా, మారగోని అశోక్‌గౌడ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, తడక కోటేశ్వర్, బోదుల గణేశ్, గుర్రం నర్సింహా, కూరెళ్ల బ్రహ్మచారి, సుంకరబోని దాసు, చిన్నం కృష్ణ, చెరుకు అశోక్‌గౌడ్, ఉపేంద్రచారి, బోదుల శంకరయ్య, కొయ్యడ వెంకటేశ్, దీపక్, సాయి పాల్గొన్నారు.



బీజేపీకి మానవత్వం లేదు

• ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి వైషమ్యాలను సృష్టిస్తూ మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని పేద ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను ఆయన పంపిణీచేసి మాట్లాడారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ముస్లిం మైనార్టీల ఉన్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. షాది ముబారక్, మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక మండల కేంద్రంలోని మైనార్టీ కాలనీలో 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని, అలీ సహేబ్ గుట్టపైకి ప్రత్యేక సీసీ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, జెడ్పీటీసీ పున్న లక్ష్మి, ఎంపీపీ కే జ్యోతి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఆమేర్, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు పున్న జగన్మోహన్, బషీర్ బేగ్, ఎండి వహీద్, మీర్జా ఇనాయత్ బేగ్, అస్లాం బేగ్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, కూనూరు ముత్తయ్య, తదితరులున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మాల్ మార్కెట్ చైర్మెన్ దంటు జగదీశ్వర్, నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డిలతో కలిసి ప్యాక్స్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మెన్ దందిగ సత్తయ్య, డైరెక్టర్లు ఎరెడ్ల వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, సత్యనారాయణ, సతీష్, పార్వతమ్మ, మంగమ్మ, తహసీల్దార్ ఏ.అంజనేయులు, అసిస్టెంట్ రిజిస్టర్ రామ్ నరసయ్య, ఏఈఓలు అనూష, కవిత, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే. అబ్బాస్, సీఈవో పూల శ్రీరాములు, బిరుదోజు యాదమ్మ, నాంపల్లి మాజీ ఉపసర్పంచ్ సంఘం గణేష్, ఎదుల్ల రాములు, ఈదశేఖర్, నాంపల్లి సత్తయ్య రైతులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రతి ఒక్క దివ్యాంగులు ఉచిత బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాలని కుర్మేట్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో 67 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్యా దేవేందర్ నాయక్ వికలాంగుల ప్రయాణ ఇబ్బందులను గుర్తించి ఉచిత బస్సు పాస్‌లను స్వయంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులకు సంబంధించిన బస్సు పాసులకు తానే స్వయంగా డబ్బులు చెల్లించి వారికి ఆసరాగా నిలవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమళ్ళ జంగయ్య, వార్డు సభ్యులు, అయోధ్య, జంగయ్య, పార్వతమ్మ వికలాంగుల నాయకులు జెల్లా నరసింహగౌడ్, పులికంటి యాదగిరి, కొండేటి రాములు, మాజీ సర్పంచ్ గౌని జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శన

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ డ్యాం, ఏ ఎమ్.ఆర్.పి, ఎల్.ఎల్.సి, ప్రధాన జల విద్యుత్ కేంద్రం, ఎడమ, కాలువలను, 20 కోట్లతో చేపడుతున్న స్పిల్ వే పనులను సోమవారం కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కే.యం.ఆర్.బి) చైర్మన్ శివనందన్ కుమార్, సభ్యులు అజయ్ కుమార్ గుప్త, ఎస్ఈ అశోక్ కుమార్, ఈఈ శివ శంకరయ్య తదితరులు సందర్శించారు. స్పిల్ వే పనుల కోసం మెటీరియల్ తీసుకెళ్లే వాహనాల అడ్డగిస్తున్నారు. ఎస్ఈ ధర్మ నాయక్ నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్వే పనులకు మెటీరియల్ కంకర, ఇసుక, సిమెంట్ లోడ్‌తో వెళ్లే వాహనాలను ఆంధ్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద అడ్డుకుంటున్నారని, దీనివలన డ్యాం స్పిల్ వే పనులకు ఆటంకం కలుగుతుందని ఈ విషయాన్ని కృష్ణా రివర్ బోర్డు కమిటీ సభ్యులకు తెలియచేశమని , జూన్ నెల వరకు స్పిల్ వే పనులు పూర్తి అవుతుందని ఎన్ఎస్పీ ఎస్.ఈ ధర్మ నాయక్ తెలిపారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలపై 19 న ప్రత్యేక కోర్టు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ సాధారణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్ సర్కిల్, యాదాద్రి భువనగిరి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు, రాజపేట, యాదగిరిగుట్ట ,మోటకొండూరు మండలాలకి చెందిన, విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఈనెల 19వ తేదీన ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రత్యేక కోర్టు నిర్వహించబడుతుందని, ఆలేరు సబ్ డివిజన్ ఏడి, జి. సూర్య నాయక్ మండల కేంద్రంలో సోమవారం విద్యుత్ వినియోగ దారులకు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న వినియోగదారుల కేసులకి పరిష్కారం చూపబడుతుం దన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో గొట్టి పాముల బిక్షపతి ఇటీవల, అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు" ఆలేరు మార్కెట్ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధైతల శివకుమార్ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ గొట్టిపాముల సత్యనారాయణ ,గొట్టిపాముల సంజీవ, గొట్టిపాముల మనీ,గొట్టిపాముల శివ, లక్ష్మీనారాయణ ,సిద్ధులు,రామకృష్ణ, సప్త ఋషి,పుండరీకం. దేవరత్నం తదితరులు పాల్గొన్నారు.



గొర్ల కాపర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

గొర్ల పెంపకం జీవనాధారంగా జీవనం సాగిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం తాగిన విధంగా ఆదుకోవాలని కోరుతూ గొర్లకాపర్ల సంఘం నాయకులు సోమవారం జాయింట్‌కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గొర్రెల సబ్సిడీ పథకం వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, కొలనుపాక గొర్ల కాపరుల సంఘం చైర్మన్, చుక్కల బాలయ్య,గొర్ల సంఘం జిల్లా నాయకులు పత్తి వెంకటేష్, దెయ్యాల సంపత్, కాదూరి నరసింహులు, జూకంటి శ్రీశైలం, కావలి బత్తయ్య యాదవ్, సాయి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చలో ఇందిరాపార్క్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

పేపర్ల లీకేజీకి వ్యతిరేకంగా రేపు చలో ఇందిరాపార్క్ ను జయప్రదం చేయాలని మండలంలోని కాచారం గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి బేజాడి కుమాం మాట్లాడుతూ నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గ్రామ నాయకులు సుంచు రాములు, గ్యార నరసింహులు, సుంచు ఆంజనేయులు నమిలే ఎల్లయ్య, గ్యార మాతయ్య, నమిలే యాదగిరి ,గ్యార మహేందర్, బీబీ నగరం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాదారణ పై అవగాహన

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



జిల్లా పశు గాణభివృద్ధి సంస్థ నల్గొండ ఆధ్వర్యం లో జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కృత్తిమ గర్భధారణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మెన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి డాక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ, డాక్టర్ ఐలయ్య, జిల్లా పశు వైద్యాధికారులు, పారావేటర్నరీ సిబ్బంది, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట



మండలంలోనిబసంతపురం గ్రామంలో భీమగాని వంశీ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి కుటుంబానికి ఎంబీఆర్ ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మెండు భాస్కర్ రెడ్డి, మెండు భగవాన్ రెడ్డి ,మెండు మనికుమర్ రెడ్డి , జంగిటి కనకయ్య ,మెండు సాయికుమార్,శివ రామ కృష్ణ, స్వామి గౌడ్, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

భీమగాని వంశీ గౌడ్ కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రాపాక తిరుపతి ,మెండు తిరుపతిరెడ్డి, ఉపేందర్ రెడ్డి ,నలబోల రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి ,బుచ్చిరెడ్డి, సాయి రెడ్డి ,ప్రవీణ్ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- ఆలేరురూరల్

ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో ఆలేరులో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా నాయకులు మామిడాల సోమయ్య గడ్డం నాగరాజు కోరారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నర్సింహారెడ్డి ,ప్రవీణ్ ,యాదగిరి ,వెంకటేష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు..

నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సోమవారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 నుండి సమ్మె నిర్వహిస్తామని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మార్చాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాహుల్ రెడ్డి, కనకరాజు, శ్రీకాంత్ రెడ్డి ,మహేందర్ ,స్వప్న, మల్లేష్ ,సర్వర్ నాయక్ ,రామకృష్ణ ,ఇందిరా, తిరుమల చారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ఇన్‌చార్జిగా అంజయ్య స్వామి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ఇన్‌చార్జిగా, రాష్ట్ర ఐవీఎఫ్ ధార్మిక కమిటీ చైర్మెన్ వంగపల్లి అంజయ్య స్వామికి అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నట్టు ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, హైదరాబాద్ లోని వారి నివాసంలో జరిగిన సమావేశంలో ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. .కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



నంది అవార్డు అందుకున్న ధనుంజయ శాస్త్రి

ఆలేరు టౌన్ :గత రెండు దశబ్దలుగా పురోహితం లో వాస్తు లో జ్యోతిష్యం లో అగ్రగామిగా నిలిచిన ఆలేరు పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ డాక్టర్ పాషికంటి దనుంజయశాస్త్రి, హరిహర కళాభవన్ లో ప్రత్యంగిరా ఉపాసకరత్న తోపాటు ప్రశంసా పత్రం, నంది అవార్డుని బీసీ ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం నాయకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల , సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

కంటి వెలుగు తనిఖీ

భువనగిరిరూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారంజిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, తులసి సురేష్ ,సునీత ,సాయి ప్రసన్నసుగుణ , ఆశ కార్యకర్తలు మంగమ్మ, సంధ్య, స్వప్న, విజయ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

భువనగిరిరూరల్ :ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రంలో ఆయన ప్రజల నుండి 38 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో రెవిన్యూ శాఖ 27, పంచాయితీ శాఖ 3, నీటిపారుదల శాఖ 3, సహకార శాఖ, అటవీశాఖ, మత్స్యశాఖ, పోలీసు శాఖ, పశు సంవర్ధక శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టరేటు పరిపాలనాధికారి ఎం.నాగేశ్వ రాచారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బిక్కేరు వాగులో ఇసుక రవాణాను నిలిపి వేయాలి

నవతెలంగాణ-గుండాల



మండలంలోని వంగాల గ్రామంలో ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ బిక్కేరు వాగులో జరుగుతున్న ఇసుక రవాణాను నిలిపి వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ అన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇసుక తీయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగు,సాగునీరు ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు.వంగాల గ్రామంలో తీస్తున్న ఇసుక రవాణాను జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.



నిరుద్యోగ గోసను ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం జరిగే నిరుద్యోగ గోస ధర్నా విజయవంతం చేయాలని పీవైఎస్ రాష్ట్ర కోశాధికారి మాలోతు మోతిలాల్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన్ మాట్లాడుతూ టిఎస్పీఎస్సి పేపర్ లీకేజీ వలన విద్యార్థులు నష్ట పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అవయ్య, ఇక్కిర్ సహదేవ్, నేరేడు స్వామి, పంజలా మురళి, టంగుటూరు గ్రామం సర్పంచ్ కే. సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్వెంటర్ అందజేత

భువనగిరి : పట్టణంలోని మదర్సాలో అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలోలిఅంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమిన్ ఆధ్వర్యంలో ఇన్వెంటర్‌ను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ఎం ఏ రహీం ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇక్బాల్ చౌదరి, ఎండి సాజిద్, అమిన్ మైమన్, ఖాజా బషీరుద్దీన్, ఎండి నజీర్ బకయాతుల్ల పాల్గొన్నారు.

పల్లేటి కుమార్ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం హారిజనపురం గ్రామానికి చెందిన పల్లేటి కుమార్ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. హారిజనపురం గ్రామంలో పల్లేటి కుమార్ ధశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో పల్లేటి కుమార్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, బాదేపల్లి నీరంజన్, సిమర్ల శ్రీనుయాదవ్, స్థానిక సర్పంచ్ దామెర సత్యవతి, శంకర్, సైదులు, రామకృష్ణ, మల్లిగారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థులు చదువులో రాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌వీటీ, రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేష్ ,బొడ్డుపల్లి కృష్ణ, సురేషు, కృష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి, చింతపల్లి సతీష్, జగన్, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ అనుసంధానం రద్దుచేసి పోస్ట్ ఆఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిన్న అడిశెర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో కూలీల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. గ్రామాలలో ఉపాధి కూలీలు సంఖ్య తగ్గటానికి సకాలంలో చేసిన పనులకు వేతనాలు రాక పోవడం అన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోనికి తీసుకోవడం వలన ఇప్పటికే జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం పేరుతో రాష్ట్రంకు రావలసిన కూలీల వేతనాలను నిలిపివేసిందని తెలిపారు. ఇలాంటి చర్యల ద్వారా కూలీలను పనిని దూరం చేయటానికి బీజేపీ ప్రభుత్వం కొత్త పన్నాగం పన్నుతుందని ఆరోపించారు. ఉపాధికూలీలకు కనీస వేతనం ఇవ్వాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, కనీస పనిదినాలు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, అందాలు పుల్లమ్మ కాశమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పతిలో మెరుగైన వైద్యం

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీఠవేస్తుందని, ప్రభుత్వాస్పత్రిలోనే మెరుగైన వైద్యం లభిస్తుందని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ హాస్పిటల్ దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతోపాటు మెరుగైన వైద్యం లభిస్తుంది చెప్పారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సారా సుల్తానా ,ఆశా సుల్తానా, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీలు చిరుమర్తి యాదయ్య, కనుకు అంజయ్య, ఐసిడి స్ సూపర్వైజర్ సరిత క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, స్టాఫ్ నర్స్ శైలజ, సురేందర్ పద్మ, చంద్రకళ లెల్లి గ్రేస్ , ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి కోసం ఆమరణ నిరాహార దీక్ష



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య మాట్లాడుతూ చౌటుప్పల్‌లో చేపడుతున్న వంద పడకల ఆస్పత్రిని తక్షణమే ప్రభుత్వం ఆలోచన చేసి వెనుకబడిన ప్రాంతమైన మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసి మర్రిగూడ మండలానికి సమీపాన ఉన్న చింతపల్లి, నాంపల్లి, చండూరు, మండలాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విపక్షాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. మర్రిగూడ మండల కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసేంతవరకు దీక్ష విరమించేది లేదని మండల ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కట్యూరి వెంకటేశం, ఉప సర్పంచ్ గొర్రె అలివేలు నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దా నరసింహ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాది జెడ్పిటిసి మేతర యాదయ్య, జమ్ముల వెంకటేష్, పగడాల లింగయ్య, ఇబ్రహీం, షర్ఫుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందేలా చూసి మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిదిగా హజరై మాట్లాడారు. గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు.ఈ సమావేశానికి రాని అధికారుల,ప్రజా ప్రతినిధులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.వరి ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ఇబ్బంది లేకుండ చూడలన్నారు. పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు గత సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకు వచ్చిన పనులను నేటికీ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అజ్మాపురం, అక్కంపల్లి, గుడిపల్లి, పోల్కంపల్లి,ఘని పల్లి,పెద్ద గట్టు,మేడారం, గ్రామాల సర్పంచులు తమ గ్రామాల లోని ఐసీడీఎస్, రెవెన్యూ విద్యుత్, మిషన్ భగీరథ,అర్ అండ్ బీ తదితర శాఖల అధికారుల పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సభ దృష్టికి తీసుకురాగా దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సిహెచ్.లాల్ బహదుర్, పీఏసీఎస్ చైర్మన్ యెల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితా నరసింహ, మండల విద్యాధికారి తరి రాము, సర్పంచులు మునగాల అంజి రెడ్డి,డి.నరేందర్ నాయక్, శీలం శేఖర్‌రెడ్డి, గోర్ల సైదమ్మ, కే.అరుణ, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.అంజమ్మ, ఆదిరాల నగేష్ , కడారి శ్రీనివాస్ యాదవ్, కే.విజయ లక్ష్మి, ,ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు ఎం. బన్సీలాల్, నక్క రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



యాసంగి సీజన్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల నిర్వహించాలని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ నల్లగొండలోని అర్జల బావి, చందనపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరు పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి రైతు తీసుకు వచ్చిన ధాన్యం వ్యవసాయ విస్తరణ అధికారి తేమ శాతం పరిశీలించి నిర్ణీత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోళ్ల నిర్వహించాలని, ఓపీఎంఎస్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జి సహకార అధికారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

చిట్యాలటౌన్ : యాసంగి సీజన్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణా రెడ్డి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల నిర్వహించాలని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చిట్యాల మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. చిట్యాల మండలం చిట్యాల, వట్టిమర్తి, నేరెడ గ్రామాలలో, ఏర్పాటు చేసిన పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, జిల్లా ఇంఛార్జి సహకార అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ రాగ్యా నాయక్ పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొరటికల్ కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు దండు వెంకన్న తల్లి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం వెంకన్న ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ వల్లూరి పద్మా లింగయ్య, ఎంపీటీసీ మిర్యాల లక్ష్మీ బీరప్ప, ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల వెంకటరెడ్డి, వార్డు మెంబర్లు బొడ్డుపల్లి పార్వతమ్మ వెంకన్న ,దండు జయమ్మ వెంకన్న, ఆరె కంటి ఎల్లమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-నకిరేకల్



రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పాలన సాగిస్తుందని జెడ్పీటీసీ మాదనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నరసింహపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియెగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రగాడపు నవీన్‌రావు, స్థానిక సర్పంచ్ మాలే పవన్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్ ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సోమవారం శరత్ మ్యాక్సీవిజన్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన ముగ్గురికి ఉచిత ఆపరేషన్ రవాణా సౌకర్యం కల్పిస్తామని శిబిర వైద్య సిబ్బంది వంశీ, వినయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మరియదాస్, కార్యదర్శి సోమయ్య, కోశాధికారి బిక్షం రెడ్డి , ప్రచార కార్యదర్శి శివకోటి పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ,ధరణి,సర్వే ల్యాండ్ రికార్డ్స్, పించన్ లు, పంచాయతీ రాజ్,ఇతర శాఖలకు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

అఖిలపక్ష నాయకుల డిమాండ్

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలంలో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సోమవారం నాంపల్లి మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం వలన అత్యాధునిక వైద్యానికి దూర ప్రాంతాలకు వెళ్తున్న సుమారు 150 మారుమూలగా గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదేపాక వేలాద్రి, ఎస్ కే ఖాజాభీ, గాదేపాక యాదయ్య, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు కర్నె యాదయ్య, ఏదుల్ల యాదగిరి, బీజేవైఎం కోశాధికారి జిల్లా పానగంటి మహేష్, మండల అధ్యక్షులు బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



28నుండి జేపీఎస్ నిరవధిక సమ్మె

• కలెక్టర్‌కు సమ్మె నోటీస్ అందించిన జూనియర్‌పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నాలుగేండ్ల గడువు పూర్తయినప్పటికీ జేపీఎస్‌లను రెగ్యులరైజేషన్ సంబంధించిన ఎలాంటి ఆర్డర్స్ రానందున తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ నెల 28నుండి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్టు టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టీపీఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేపీఎస్‌లు కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గడిచిన నాలుగేండ్ల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్‌కాలంగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీకార్యదర్శులను జేపీఎస్‌గా ప్రమోట్ చేసి రెగ్యులర్ చేయలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలన్నారు.మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు.అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు.ఓపీఎస్‌లను జేపీఎస్‌గా కన్వర్ట్ చేసి ఓపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.317జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు చేసి పరస్పర బదిలీలు, స్పోస్ బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,కోశాధికారి అశోక్‌కుమార్,స్వామి, రజిని, బక్కయ్య, సతీష్, సౌరిక, నరసింహ, సొందు, నారాయణ మూర్తి పాల్గొన్నారు.

బీజేపీ బూత్ స్వశక్తి కరణ అభయాన్స్

నవతెలంగాణ-నాగారం

:బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం కోసం బూత్ స్వశక్తి కరణ అభయన్స్ కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు.సోమవారం నాగారం మండలకేంద్రం బూత్ నెంబర్ 260 లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వెయ్యి మంది సభ్యులతో ఒక బూత్ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.పని విభజన చేసుకొని పార్టీని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,రమేశ్,సోమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలవర్చుకున్నప్పుడే మనశ్శాంతి దొరుకుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని రథోత్సవాన్ని నిర్వహించారు.ఆలయకమిటి పెద్దలు వారిని సన్మానించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, మున్సిపల్ మాజీ చైర్మన్ దేవేందర్ నాయక్ దేవరకొండ ఎంపిపి జాన్ యాదవ్, రైతు బందు అధ్యక్షుడు సిరందాస్ కృష్ణయ్య ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్, ప్రేమలత వెంకటయ్య చింతపల్లి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

దొంగల బీభత్సవం... ఒకే రోజు 4ఆలయాల్లో చోరీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకేరోజు నాలుగు ఆలయాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టిస్తోంది. నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని అయ్యప్ప దేవాలయం, వినాయక ఆలయం, పైలాన్ కాలనీలోని పోచమ్మ ఆలయం,కోదండ రామాలయంలో దొంగలు ఆదివారం అర్ధరాత్రి నాలుగు ఆలయాల్లో తాళాలు పగుల గొట్టి ఆలయంలోకి ప్రవేశించి రెండు ఆలయాల్లో హుండీలను పగులగొట్టి నగదును దోచుకెళ్లారు. సోమవారం ఉదయం ఆలయాల తాళాలు ధ్వంసమై ఉండడం గమనించిన స్థానికులు, పూజారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ రాంబాబు తమ సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.క్లూస్‌టీమ్ వచ్చి ఆధారాల కోసం ఆలయాల్లో తనిఖీలు చేసి ఫింగర్ ప్రింట్లను సేకరించారని ఎస్ఐ రాంబాబు తెలిపారు.

కంటివెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు

• మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.సోమవారం స్థానిక 23వ వార్డ్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అందత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు.పెద్ద ఆసుపత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటి వెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులలో కంటి వెలుగు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జానీ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బోల్లెద్దు దశరథ, అయ్యన్న,ఈద ప్రవీణ్, పిడమర్తి శంకర్, బి ఆర్ ఎస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు,వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు,సీఓ శ్వేత,కంటి వెలుగు టీం తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం

• ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

• కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

యాసంగి సీజన్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ఆలస్యంపై వసతుల లేమి పై, హమాలీల కొరతపై అధికారులపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పౌర సరఫరాల డి యం.నాగేశ్వర రావు,జిల్లా ఇంఛార్జి సహకార అధికారి శ్రీనివాస్, తహశీల్దార్‌లు తదితరులు ఉన్నారు.

బాలలపరిరక్షణ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండలం పరిధిలో గల మొలకచెర్ల, బంగారికుంటతండా గ్రామపంచాయతీ(వాచ్యతం డా)లో సర్పంచ్ పెరుమళ్ళ శ్రీను, కుర్ర సుజాత ఆధ్వర్యంలో సోమవారం బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సర్పంచ్ పెరుమాళ్ళ శ్రీను హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దైద వెంకులు, మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను , డి.సి.పి.యు సిబ్బంది యన్.విద్య, వీ.రమణి, ఐసిడిఎస్ సూపర్.వైజర్ నాగమణి, ప్రధానోపాధ్యాయురాలు వి. వేంకట్రామ్, వార్డ్ మెంబర్స్, ఏఎన్ఎం బి. భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్స్ యం.రాణి ,శ్రీదేవి ,పద్మ , తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో సోమవారం ఏపీఓ వెంకటేశం జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ప్రభుత్వం కల్పిస్తున్న వందరోజుల పని దినాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను నాంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల కోసం సభ్యులు ఎస్‌కే.అబ్బాస్, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండీ.షర్ఫుద్దీన్, టిప్పు సుల్తాన్, సైదా బేగం, ఈద శేఖర్, ఎదుల్ల రాములు, వీరమల్ల వెంకటయ్య, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో అంబేద్కర్ యువజన సంఘం(1991) ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం(1991)సభ్యులు జంపాల సంతోష్,తిప్పర్తి వీరస్వామి,గ్యార శ్రీకాంత్, వీరబోయిన మహేష్,గోగుల హరీష్,గోగుల మధు,కలకొండ మహేష్,జంపాల సాయి, కలకొండ చరణ్ తేజ్,కొండ కిషోర్,కొండ నిక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట



అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనివ్వడమే బీఆర్ఎస్ ప్రభుత్వధ్యేయమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు.సోమవారం స్థానిక 13వ వార్డ్ గాంధీనగర్‌లోని మసీద్‌లో ముస్లిం మత సోదరులకోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విదంగా మత సమరస్యానికి ప్రతీకగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను పురస్కరించుకొని పేద ప్రజనీకానికి ప్రభుత్వ కానుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ రంజాన్ పండుగను ముస్లీం లు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు యండి.చాంద్ పాషా,13వ వార్డు అధ్యక్షులు షేక్ రఫీ, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-మద్దిరాల



రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు.సోమవారం మండలంలోని రెడ్డిగూడెం, రామ చంద్రపురం, కుంటపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్ర మంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్నా సురాంభ వీరన్న,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి,ఎంపీటీసీ శ్రీలత శ్రవణ్ కుమార్,సర్పంచ్ వెలుగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం బాధాకరం

నవతెలంగాణ-మద్దిరాల



హైదరాబాద్‌లోని కుషాయిగూడ అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం చాలా బాధాకరమని శాసన సభ్యులు గాధరి కిశోర్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు.సోమవారం మృతి చెందిన నరేష్ పెద్ద కుమారుడు, ఆయన తల్లదండ్రులు రెట్నేని జెన్నయ్య భద్రమ్మలను పరామర్శించి మాట్లాడారు.కుటుంబానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.తక్షణ సహాయం 50 వేల రూపాయలను అందజేసి ఓదార్చారు.ఆయన వెంట రైతు బంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్ఏ రజాక్,ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న,జెడ్పీటీసీ కన్నా సురంభ వీరన్న,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, మారెళ్లి యాకయ్య, తాందారి ప్రతాప్‌గౌడ్, బెడద వెంకన్న పాల్గొన్నారు.

హత్య కేసులో తొమ్మిది మంది నిందితులు అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ

ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తూ ఉండడంతో పాటు వద్దని వారించినా వినకపోవడంతో అమ్మాయి కుటుంబ సభ్యులలో కూడా తీవ్ర ఇబ్బందులకు గురై ఓ యువకుడిని హత్య చేసిన కేసులో 9 మంది నిందుతులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ కే. అపూర్వరావు చెప్పారు. సోమవారం పోలీస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. హత్యకు కారకులైన నిందితుల వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో సోమవారం డబ్బుల కోసం, దుస్తుల కోసం ఇంటికి రాగా నిడమనూరు ఎస్సై, త్రిపురారం ఎస్ఐ సిబ్బందితో కలిసి నేరస్థులను పట్టుకొని మిర్యాలగూడ డీఎస్పీ ముందు హాజరు పరిచారు. వారిని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ కేసులో తొమ్మిది మంది నేరస్థులలో ఇద్దరు బాల నేరస్థులు ఉండగా వీరందరినీ రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరిచారు. ఈ కేసులో త్రిపురారం మండలానికి చెందిన ఏ1 రామలింగం, రాజు, శివ ప్రసాద్, రాజేష్, మణితేజ, కోటయ్య సురేష్ అలియాస్ రాముతో పాటు ఇద్దరు మైనర్లు ఉన్నారు. కేసును జిల్లా ఎస్పీ అపూర్వరావు పర్యవేక్షణలో మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి, హాలియా సీఐ గాంధీ నాయక్, నిడమనూరు ఎస్ఐ శోభన్‌బాబు, త్రిపురారం ఎస్సై జి.శోభన్ బాబు సిబ్బందితో కలిసి ఛేదించారు.

అంతర్ రాష్ట్ర కరుడుగట్టిన దొంగను అరెస్ట్...

కరుడు గట్టిన అంతర్రాష్ట్ర దొంగను నల్లగొండ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.21 లక్షల విలువ గల 35 తులాల బంగారం, అర కేజీ వెండి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు వివరాలను నల్లగొండ ఎస్పీ కే.అపూర్వరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 17న నల్గొండ 2 టౌన్ సీఐ, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా కలిసి నమ్మదగిన సమాచారం మేరకు పానగల్ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకొని చెక్ చేశారు. అతని చేతిలో ఒక కవర్‌లో బంగారు, వెండి ఆభరణాలు లభ్యం కాగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ ప్రాంతాలలో దొంగతనం చేసి దాచుకున్న బంగారు ఆభరణాలను గుంటూర్‌లో అమ్మడానికి వెళ్తుండగా పానగల్ బైపాస్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నేరం ఒప్పుకోగ నిందితునిపై నల్లగొండ 2 టౌన్ నందు 8 కేసులు, నల్గొండ 1టౌన్ నందు 3 కేసులు, నల్గొండ రూరల్ 1 కేసు, సూర్యాపేట 2 టౌన్ 1 కేసుతో పాటు మొత్తం 13 కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్టు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన వారిలో నల్లగొండ డీఎస్పీ నరసింహ రెడ్డి పర్యవేక్షణలో 2 టౌన్ సిఐ చంద్రశేఖర్, సీసీఎస్ సిఐలు జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణు వర్ధన్ గిరి, బాలకోటి, శంశుద్దీన్, మోహిన్, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.



రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుకుడాల గోవర్ధన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాదులో ఈనెల 15, 16 తేదీల్లో జరిగిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చిట్యాలకు చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ పగిడిపాటి నర్సింహ, చిట్యాల మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, స్వరూపరాణి, కోశాధికారి కుర్ర శ్రీనివాస్, మండలశాఖ కార్యవర్గ సభ్యులు సోమవారం అభినందనలు తెలిపారు.

వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

- వీఆర్ఏల నిరవధిక సమ్మెకు బీఎస్పీ మద్దతు

నవతెలంగాణ-పెద్దవూర

వీఆర్ఏ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అధిమల్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంపేపర్ లీకేజీలు, కాంట్రాక్టు ఉద్యోగులని మోసం చేస్తుందన్నారు. వీఏలకి కూడా న్యాయం జరిగేవరకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు మద్దతు ప్రకటిస్తామని తెలిపారు.

వెలిమినేడు సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ పరిస్థితిపై గ్రామానికి చెందిన బొడ్డాయి బజార్ యువకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓకు సోమవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని, తాము ఇళ్లలో ఉండే పరిస్థితి లేదని వారు తమ ఆవేదనను తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల మల్లేష్, కొమ్మగోని భిక్షం, నాతి సతీష్, నాతి రాజు, రూపని అజిత్ ,ఉమ్మెంతల శివప్రసాద్ ,ఆరూరి శ్రీనివాస్, బొడ్డాయి బజార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-కేతపల్లి

అన్ని మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత అన్నారు. కేతపల్లి మండల కేంద్రంలో సోమవారం ముస్లిం మైనారిటీ ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన దుస్తులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి , నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ శేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రైతు రాజ్యం కావాలన్నదే కేసీఆర్ లక్ష్యం

- దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దు
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణలో రైతు రాజ్యం చేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని పలివెల, పులిపలుపుల, బీరెల్లిగూడెం, కల్వలపల్లి, కొరటికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించి దళారుచేతుల్లో మోసపోకుండా రైతులు పండించిన పంటకు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, తాసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఏపీఎం శ్రీదేవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, కొరటికల్ సర్పంచ్ వల్లూరి పద్మా లింగయ్య, ఎంపీటీసీ మిర్యాల లక్ష్మీ బీరప్ప, ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ళ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు..

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర

రైతులు అధైర్య పడొద్దు ప్రతిగింజను కొనుగోలు చేస్తామని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ భరోసా ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నాయినవాని కుంట స్టేజి వద్ద పీఏసీఎస్, పులిచర్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, గజ్జల లింగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి (డిఎస్), పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, వెంకటరెడ్డి, రామలింగయ్య, జనరల్ సెక్రటరీ మునిరెడ్డి, అంతయ్య, బీఆర్ఎస్ పెద్దవూర మండల యూత్ ప్రెసిడెంట్ మెండే సైదులు పాల్గొన్నారు.

కారు పల్టీ

నవతెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి విజయవాడ 65 హైవే కామినేని ఫ్లైఓవర్ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే దారిలో ముందున్న కారు స్లో కావడంతో వెనకాల బండి ముందున్న వెహికల్ ని ఢీకొని కారు మూడు పల్టీలు పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు

జిల్లా ఏర్పాటుతో సౌకర్యాలు మెరుగు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేస్తే అనేక సౌకర్యాలు కల్పించబడతాయని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు, జ్వాలా వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ మిర్యాలగూడ పండ్ల వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ సత్వర అభివృద్ధి జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు చేగొండి మురళీ యాదవ్, భీమ్లా నాయక్, బంటు కవిత, జేపీ నాయుడు, రఫీక్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన విరమించుకున్న శివ బంధువులు

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తస్కానిగుడాం గ్రామానికి చెందిన అంబనబోయిన శివ(26) పోలీసుల దెబ్బలకు మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఈనెల 14న చికిత్స పొందుతూ మృతి చెందాడు. రెండు రోజులుగా అమ్మాయి ఇంటిలో శవాన్ని పెట్టి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామస్తుల కోరిక మేరకు అమ్మాయి కుటుంబం పై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. సోమవారం గ్రామస్తులు, బంధువులు అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 101 యూనిట్లలోపు ఉచిత కరెంటును జిల్లాలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉచిత విద్యుత్తు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు సంద యాదగిరి, మేకల కృష్ణయ్య, చింతపల్లి లింగయ్య, రేకల సైదులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలుకేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణం బత్తాయి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సోమవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళ రికార్డ్లు పరిశీలించారు. కొనుగోళ్ళ వేగవంతం చేయాలని అన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నల్లగొండకలెక్టరేట్ :విద్యా సంవత్సరం 2023 – 24కు సంబంధించి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్‌లలో ముగ్గురు ఎస్సీ విద్యార్థులకు ఒకటవ తరగతిలో ప్రవేశాలు కల్పించుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారములు జిల్లా కలెక్టరేట్‌లోని సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో నేటి నుండి ఉచితంగా పొందవచ్చు అని పేర్కొన్నారు. దరఖాస్తులను మే 1వ తేదీ సాయంత్రం నాలుగు గంటలలోగా అందజేయాలని తెలిపారు. విద్యార్థులు నల్లగొండ జిల్లాకు చెందిన వారే ఉండాలని, 2017 జనవరి 1 వ తేదీ నుండి 31 డిసెంబర్ 2017 వరకు జన్మించిన వారై ఉండాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, మీ సేవ ద్వారా పొందిన కుల ధ్రువీకరణ పత్రం, అదేవిధంగా తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి 1,50,000లు, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రెండు లక్షల లోపు మించకుండా మీసేవ ద్వారా పొందిన పత్రం ఉండాలన్నారు. దరఖాస్తు సమయంలో నివాస ధ్రువీకరణ, పుట్టిన తేది, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ధ్రువీకరణను జత చేయాలని తెలిపారు. మే 5 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ సమావేశ మందిరం నందు లాటరీ పద్ధతులలో విద్యార్థుల ఎంపిక చేయబడుతుందని పేర్కొన్నారు.

జానారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హాలియా

ఇటీవల స్వల్ప ఆరోగ్య సమస్య ఏర్పడి తిరిగి కోలుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని అనుముల మండలం కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన నియోజకవర్గం పరిస్థితులను ఆరా తీశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకి ప్రతి ఒక్కరు పోరాడాలని జానారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు, అనుముల శివాలయం కమిటీ ఛైర్మెన్ అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

